## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 06 మంగళవారం, జూలై 30, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




# నేడు రెండో విడత రుణమాఫీ

**రూ.లక్షన్నర వరకు అప్పులున్న రైతుల ఖాతాల్లో జమ**

**దాదాపు 7 లక్షల మందికి లబ్ధి!**

**రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం: మంత్రి తుమ్మల**

**తొలి విడతలో రూ.లక్ష వరకు రుణాలున్న 11.50 లక్షల కుటుంబాలకు ఇప్పటికే రూ.6,098.94 కోట్లు విడుదల**

హైదరాబాద్: రెండో విడత రుణమాఫీకి ప్రభుత్వం సిద్ధమైంది. మంగళవారం దాదాపు 7 లక్షల మంది రైతులకు సంబంధించిన రుణాలు మాఫీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. రూ.లక్షన్నర వరకు రుణాలున్న వారి బ్యాంకు ఖాతాల్లో ఈ సొమ్ము జమ చేస్తారు. రుణ మాఫీ మొదటి విడతలో రూ.లక్ష లోపు రుణా లకు సంబంధించి 11.50 లక్షల కుటుంబాలకు రూ.6,098.94 కోట్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా వీటిలో.. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం 11.32 లక్షల కుటుంబాలకు రూ.6,014 కోట్లు జమయ్యాయి. కొన్ని సాంకేతిక కారణాలతో 17,877 ఖాతాలకు చెందిన రూ.84.94 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కాలేదు. కాగా రెండో విడత రుణమాఫీ చెల్లింపులకు సంబంధించి సోమవారం రాత్రి వరకు మండలాల్లోని వ్యవసాయశాఖ అధికారులకు కూడా లబ్ధిదారుల జాబితా అందలేదని సమాచారం. రాత్రి పొద్దుపోయాక జాబితా అందుతుందని భావిస్తున్నారు. మొదటి విడతలో లక్ష వరకు రుణాలున్న అనేకమంది అర్హులకు రుణమాఫీ కాలేదనే విమర్శలు వచ్చాయి. దీంతో రెండో విడత రుణమాఫీలో అలాంటి పొరపాట్లు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నారు. మంగళవారం లక్షా యాభై వేల రూపాయల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

(మిగతా 2వ పేజీలో)

# ప్రధాని ఫోన్ చేసి త్రిపుర వెలుపల పనిచేయాలన్నారు

**రేవంత్ ఫోన్ చేసి.. తెలంగాణకు స్వాగతం అని అన్నారు..**

**తెలంగాణ గవర్నర్‌గా తన నియామకంపై జిష్ణు దేవ్ వర్మ**

**మోదీ, సీఎం రేవంత్ ఫోన్ చేసే దాకా తనకు ఆ విషయం తెలియదని వ్యాఖ్య**

**సీఎం రేవంత్‌తో సమన్వయం చేసుకొని పనిచేస్తానని ప్రకటన**



అగర్తల: తెలంగాణ నూతన గవర్నర్‌గా తనను నియమించినట్లు ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్ చేసి చెప్పే దాకా తెలియదని బీజేపీ నేత, త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. 'ప్రధాని మోదీ శనివారం రాత్రి నాకు ఫోన్ చేశారు. త్రిపుర వెలుపల పనిచేయాల్సి ఉంటుందన్నారు. నాకు ఎలాంటి బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రధానికి చెప్పా. ఆ కాసేపటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్ చేసి తెలంగాణకు స్వాగతం అన్నారు. దీంతో నేను తెలంగాణ నూతన గవర్నర్‌గా ఆ రాష్ట్రానికి వెళ్లనున్నట్లు అప్పుడు అర్థమైంది'అని జిష్ణు దేవ్ వర్మ త్రిపురలో విలేకరులకు తెలిపారు. త్రిపుర నుంచి గవర్నర్‌గా నియమితులైన

(మిగతా 2వ పేజీలో)

# సీఎం రేవంత్‌పై ప్రివిలేజ్ మోషన్: హరీశ్‌రావు





# పేదలకు ఇళ్ల స్థలాలపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

**నేడు గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**గ్రామాల్లో పేదలకు 3 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయం**

**పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలం**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు గృహ నిర్మాణ శాఖపై సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ఎన్నికల హామీ నెరవేరుస్తూ... చంద్రబాబు ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. అటు, పట్టణాల్లో కొత్త లబ్ధిదారులకు 2 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై మంత్రి పార్థసారథి స్పందిస్తూ, రాబోయే వంద రోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఏడాది కాలంలో 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం

(మిగతా 2వ పేజీలో)

# మోదీ పద్మవ్యూహం.. భయోత్పాతం!

**ద్రోణ, కర్ణాదులు అభిమన్యుడి ప్రాణాలు తీశారు.. 21వ శతాబ్దపు పద్మవ్యూహంలోనూ ఆరుగురే**

**వారే మోదీ, షా, ధోబాల్, భగవత్, అదానీ, అంబానీ.. వీరి చేతిలో దేశంలోని అన్ని వర్గాలు ఇబ్బందుల్లో**

**అన్ని రంగాల్లోనూ భయానక వాతావరణమే.. లోటస్‌లానే పద్మవ్యూహం.. మోదీ ఛాతీపైన ఆ గుర్తు**

**నేటి యువత అర్జునులు.. వ్యూహాన్ని ఛేదిస్తారు..కులగణన ద్వారా పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టేస్తాం**

## లోక్‌సభలో సుదీర్ఘ ప్రసంగంలో రాహుల్ ధ్వజం

న్యూఢిల్లీ, జూలై 29: ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి 'ఆధునిక పద్మవ్యూహాన్ని' నిర్మించి.. అందులో ప్రజలను బందీలను చేసి, దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించారని విపక్షనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీలో ఒకే వ్యక్తికి ప్రధాని కావాలనే ఆకాంక్ష ఉంటుందని.. ఒకవేళ రక్షణమంత్రి తాను ప్రధాని కావాలని అనుకుంటే అది సాధ్యపడదని, దాని వెనుక కూడా భయమే కారణం అని.. ఈ విధంగా భయోత్పాతం అనేది దేశంలోని ప్రతి రంగానికి వ్యాపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం లోక్‌సభలో బడ్జెట్‌పై రాహుల్ గాంధీ 46 నిమిషాల పాటు ప్రసంగించారు. మహాభారత కాలంలో చక్రవ్యూహం (పద్మవ్యూహం) కమలం పువ్వు మాదిరిగానే ఉండేదని, అందులోకి ప్రవేశించిన అభిమన్యుడి చుట్టూ ద్రోణాచార్యుడు, కర్ణుడు, కృపాచార్యుడు, కృతవర్మ, అశ్వత్థామ, శకుని అనే అరుగురు కలిసి ఉచ్చు బిగించి చంపేసినట్లే.. ప్రధాని మోదీ సారథ్యంలో

(మిగతా 2వ పేజీలో)





# సాగర్ దిశగా కృష్ణమ్మ

**తెరుచుకున్న శ్రీశైలం మూడు గేట్లు**

**దిగువకు 1.62 లక్షల క్యూసెక్కుల ప్రవాహం**

**ఆల్మట్టి నుంచి శ్రీశైలం వరకు జలకళ**

**సాగర్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభం**

**భద్రాచలంలో 43 అడుగుల వద్ద ప్రవాహం**

హైదరాబాద్, జూలై 29 : కృష్ణమ్మ శ్రీశైలాన్నీ దాటేసి నాగార్జున సాగర్ దిశగా పరుగులు పెడుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చిచేరుతుండటంతో మూడు గేట్లు ఎత్తి, దిగువకు నీటిని వదిలిపెట్టారు. సాగర్‌లోకి 1.62లక్షల క్యూసెక్కుల నీరు వెళుతోంది. ఆల్మట్టి నుంచి శ్రీశైలం దాకా కృష్ణా బేసిన్‌లో జలాశయాలన్నీ నిండుగా ఉన్నాయి. శ్రీశైలం నుంచి ఎగువన కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ నిండినట్లే. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చిచేరుతుండటంతో తెలంగాణ జెన్‌కోకు చెందిన 234 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రియదర్శిని జూరాల, 240 మెగావాట్ల సామర్థ్యం కలిగిన లోయర్ జూరాల

(మిగతా 2వ పేజీలో)

# నేడు రెండో విడత రుణమాఫీ

సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉన్న అన్ని రైతువేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో రూ.లక్ష వరకు జరిగిన రుణ మాఫీకి సంబంధించి సందేహాలు ఉన్న రైతులు.. అక్కడ ఉన్న అధికారులు, బ్యాంకర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం రూ.లక్షన్నర వరకు జరిగే రుణమాఫీ కార్యక్రమాన్ని వీక్షించాల్సిందిగా రైతులకు విజప్తి చేశారు. వచ్చే నెలలో రూ.2 లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రకటించారు.

**ఇదీ గత ప్రభుత్వ నిర్వాకం**

తమ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని విమర్శించిన పెద్దలకు, గత ప్రభుత్వం అనుసరించిన అసమంజస విధానాలను గుర్తు చేయదల్చుకున్నానని మంత్రి తెలిపారు. 'ప్రతి సంవత్సరం ఒక కొత్త విధానంతో రైతాంగాన్ని ఆందోళనలోకి నెట్టడమే వారి విధానంగా ఉండేది. ఒక ఏడాది పత్తి వద్దు అన్నారు. రైతులు వారి మాటలు నమ్మి కంది పంట వేస్తే కందులు కొనే నాధుడే లేరు. మరో ఏడాది పంట కాలనీలు అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. తరువాత దాని ఉసే లేదు. వరి వేస్తే ఉరి అన్నారు.. ఆ మాట నమ్మి మొక్కజొన్న వేస్తే కొనుగోలు సమయానికి మొహం చాటేశారు. సన్నాల సాగు అని సన్నాయి నొక్కులు నొక్కి తీరా మార్కెటింగ్‌కు వచ్చేసరికి బోనస్ కాదు కదా మద్దతు ధర కూడా దక్కలే. ఇక రుణమాఫీ 2014 కానీ, 2018 కానీ.. అసలు రుణమాఫీ పథకాలు కావని, వడ్డీ మాఫీ పథకాలుగా ప్రతి రైతు చెబుతాడు..'అని మంత్రి దుయ్యబట్టారు.

# ప్రధాని ఫోన్ చేసి త్రిపుర వెలుపల పనిచేయాలన్నారు

తొలి వ్యక్తి తానేనని చెప్పారు. తమ రాష్ట్రంపై ప్రధాని మోదీకి ఉన్న ఆపేక్షకు తన నియామకమే నిదర్శనమని పేర్కొన్నారు. 'గతంలో డిప్యూటీ సీఎంగా రాజకీయ పదవీ బాధ్యతలు నిర్వర్తించా. ఇప్పుడు నాకు అప్పగించిన రాజ్యాంగ బాధ్యతలను నెరవేరుస్తా. ముఖ్యమంత్రితో సమన్వయం చేసుకొని పనిచేస్తా. బుధవారం తెలంగాణకు చేరుకొని అదే రోజు గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేస్తా'అని జిష్ణు దేవ్ వర్మ వివరించారు. 2018 నుంచి 2023 దాకా త్రిపుర డిప్యూటీ సీఎంగా పనిచేసిన జిష్ణు దేవ్ వర్మ.. గతేడాది జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సెఫాహిజాలా జిల్లాలోని చారిలామ్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆయన త్రిపుర మాజీ రాజవంశీకుల కుటుంబానికి చెందిన వారు.

# పేదలకు ఇళ్ల స్థలాలపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

చేపట్టనున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులను పక్కనబెట్టిందని ఆరోపించారు. ఇళ్లు పూర్తయినా చెల్లింపులు చేయని వారికి చెల్లింపులు జరపాల్సి ఉందని వివరించారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లేఅవుట్లు ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. విలేకరులకు తక్కువ ధరలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. కాగా, ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణం అంశాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించడంపైనా చర్చ జరిగినట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఇప్పటికే ప్రారంభించిన ఇళ్లను పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చిన చోట సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఒక్క గృహ నిర్మాణ శాఖలోనే రూ.10 వేల కోట్లు నష్టపోయినట్టు తెలిపారు.

# సాగర్ దిశగా కృష్ణమ్మ

జలవిద్యుత్తు కేంద్రంతో పాటు 900 మెగావాట్లు కలిగిన శ్రీశైలం భూగర్భ జల విద్యుదుత్పాదన పరుగులు పెడుతోంది. సాగర్‌లో సోమవారం రాత్రి 9గంటలకు ఎనిమిది టర్బైన్ల ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. గోదావరి బేసిన్‌లోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 16081 క్యూసెక్కుల వరద వస్తుండగా... ఈ ప్రాజెక్టు నుంచి 16 వేల క్యూసెక్కులను పంపింగ్ చేసి, మిడ్‌మానేరుకు తరలిస్తున్నారు. ఎల్లంపల్లి జలాశయం నుంచి రెండు టన్నెల్‌ల ద్వారా నందిమేడారంలోని పంప్‌హౌస్ సర్జ్‌పూల్‌కు నీటిని తరలించి, ఆ నీటిని నంది రిజర్వాయర్‌లో వేసి, అక్కడి నుంచి రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ పంప్‌హౌస్ నుంచి పంపింగ్ చేసి, మిడ్‌మానేరులో వేస్తున్నారు. తొలుత మిడ్‌మానేరు, ఆ తర్వాత లోయర్ మానేరుకు నీటిని తరలించి, శ్రీరాంసాగర్ ఆయకట్టుకు నీటిని అందించనున్నారు. ఆ తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులోని ఆన్‌లైన్ రిజర్వాయర్లు అయిన అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లను నీటితో నింపనున్నారు. గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులకు కాస్త వరద తగ్గుముఖం పట్టింది. మంజీరా నదిపై ఉన్న సింగూరు ప్రాజెక్టుకు 1779 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా... నిజాంసాగర్ ప్రాజెక్టుకు 460 క్యూసెక్కులు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు 17310 క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టుకు 4860 క్యూసెక్కులు, ప్రాణహితపై ఉన్న మేడిగడ్డ బ్యారేజీకి 5.79 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ప్రాణహిత–ఇంద్రావతిపై సమ్మక్క సాగర్ బ్యారేజీకి 8.56 లక్షల క్యూసెక్కులు, సీతమ్మసాగర్(దుమ్ముగూడెం)కు 9.32 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రికార్డయింది. దాంతో ఈ బ్యారేజీలకు వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి 43 అడుగుల ఎత్తులో ప్రవహిస్తోంది.



# కుటుంబ కలహాలతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

మణుగూరు, జూలై 29: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరులో వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం విషాదం నింపింది. పగిడేరు పంచాయతీలోని ఎస్టీ కాలనీలో నివాసముండే కాసరబాధ చంద్రయ్య(80), సరోజని(75) దంపతులు ముగ్గురు కుమారులకు తలా 12 ఎకరాల భూమి ఇచ్చారు. వారి పెళ్లిళ్లు చేసిన తర్వాత దంపతులు ఎస్టీ కాలనీలో చిరు దుకాణాన్ని నడుపుకుంటూ జీవిస్తున్నారు. చంద్రయ్య మణుగూరులోని తన ఇంటిని చిన్న కుమారుడికి ఇవ్వడంతో కుటుంబ కలహాలు జరుగుతుండేవని తెలిసింది. ఆదివారం వృద్ధ దంపతులు తమ మనవళ్లందరినీ పిలిపించుకుని మాట్లాడారు. వారు వెళ్లాక సరోజని మృతదేహం బావిలో తేలుతూ కనిపించింది. దానికి కొంతదూరంలో పొలాల్లోని మామిడి చెట్టుకు చంద్రయ్య ఉరేసుకున్నట్టు తెల్లారి స్థానికులు గమనించారు.

# మోదీ పద్మవ్యూహం.. భయోత్పాతం!



ఆరుగురు కలిసి చక్రవ్యూహానికి రూపకల్పన చేశారని విమర్శించారు. 21వ శతాబ్దపు ఈ పద్మవ్యూహం కూడా కమలం పువ్వు మాదిరిగానే ఉందని, ఆ చిహ్నాన్ని మోదీ తన ఛాతీ మీద పెట్టుకుంటారని పేర్కొన్నారు. అప్పట్లో అభిమన్యుడి పట్ల జరిగిన పరిణామాలే ఇప్పుడు దేశంలోని యువత, రైతులు మహిళలు, శ్రామికులు, చిన్న వ్యాపారుల పట్ల జరుగుతున్నాయని మండిపడ్డారు. నాడు అభిమన్యుడిని ఆరుగురు కలిసి చంపినట్లే.. ఈనాటి చక్రవ్యూహం కేంద్రంగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సంఘ్ చీఫ్ మోహన్ భగవత్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, పారిశ్రామికవేత్తలు అంబానీ, అదానీ అనే ఆరుగురు ఉన్నారని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో సంపద నియంత్రణ.. ఈడీ, ఐటీ, సీబీఐ.. రాజకీయ కార్యనిర్వాహక వర్గం అనేవి దేశాన్ని గుప్పిట్లో పెట్టుకున్న 'చక్ర వ్యూహానికి' గుండెకాయ వంటివని.. ఇవి దేశాన్ని నాశనం చేశాయని వ్యాఖ్యానించారు. అగ్నివీర్ అనే చక్రవ్యూహంలో యువతను లక్ష్యంగా చేసుకున్నారని.. అగ్నివీరులకు పెన్షన్ కోసం బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు పెట్టలేదన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో చిరు వ్యాపారులకు శరాఘాతంగా పరిణమించిన పన్నుల వాత సమస్యను ప్రస్తావించనేలేదని విమర్శించారు. 'చక్రవ్యూహం' శక్తిని బలహీనపరిచేలా యువత, రైతులు, శ్రామికులు, చిరు వ్యాపారులకు దోహదకారిగా ఉంటుందని తాను ఆశించానని, అవేవీ లేకపోగా ఆర్థిక, రాజకీయ శక్తులను మరింత బలోపేతం చేసేలా ఉందని అభివర్ణించారు. ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో పేపర్ లీక్ అంశాన్నే ప్రస్తావించలేదని పేర్కొన్నారు. కోట్లాదిమందికి నష్టపరిచేందుకు పన్నిన చక్రవ్యూహాన్ని తాము కులగణన చేయడం ద్వారా బద్దలు కొడతామని, భయానక వాతావరణాన్ని పొగొట్టేదాకా తమ పోరాటం కొనసాగుతుందని ఉద్ఘాటించారు. దేశంలోని యువత అర్జున సమానులని, పద్మవ్యూహాన్ని బద్దలు కొడతారని బీజేపీని హెచ్చరించారు. అనంతరం.. రాహుల్ ఎక్స్‌లోనూ ట్వీట్ చేశారు. 'ఆధునిక చక్రవ్యూహం'లో నిరుద్యోగం, పేపర్ లీక్ ద్వారా యువత.. అప్పుల ద్వారా రైతులు, పన్నుల వాత ద్వారా సామాన్య ప్రజలు, అగ్నిపథ్ ద్వారా జవాన్లు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారని.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలు అన్యాయానికి గురయ్యారని ఎక్స్‌లో రాశారు.

**ఏ-1, ఏ-2 అంటే ఓకేనా?**

సభలో రాహుల్ గాంధీ తన ప్రసంగంలో భాగంగా ఆధునిక చక్రవ్యూహం వెనుక ఆరుగురు ఉన్నారంటూ మోదీ, షా, భగవత్, ధోబాల్, అంబానీ, అదానీ పేర్లను పేర్కొన్నారు. దీనిపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. జోక్యం చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా సభలో లేని వారి పేర్లను ప్రస్తావించడం సరికాదని రాహుల్‌కు సూచించారు.

స్పందించిన రాహుల్.. "మీరు కోరుకుంటే దోభాల్, అంబానీ, అదానీ పేర్లను నేను ఉపసంహరించుకుంటాను" అని వ్యాఖ్యానించారు. అయితే గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీలను వారి పేర్లతో కాకుండా ఏ–1, ఏ–2గా పేర్కొన్నారు.

"దేశ సంపదపై గుత్తాధిపత్యం చెలాయిస్తున్న ఆ ఇద్దరి పేర్లను నేను సభలో ప్రస్తావించొద్దంటున్నారు. అప్పుడు నేను అదానీ, అంబానీలను ఏ–1, ఏ–2 అని మాత్రమే చెబుతాను. ఇది అమోదయోగ్యమే కదా"? అని రాహుల్ వ్యాఖ్యానించడం గమనార్హం.

దీనిపై పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి రిజిజు జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించగా.. రాహుల్, "ఏ–1, ఏ–2లను రిజిజు వెనకేసుకొస్తున్నారు. ఇది ఆయనకు తప్పదు. ఇలా చేయాలని ఆయనకు పెద్దలు నిర్దేశించారు అని ఎద్దేవా చేశారు.

# సీఎం రేవంత్‌పై ప్రివిలేజ్ మోషన్: హరీశ్‌రావు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిపై అసెంబ్లీలో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తామని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. సోమవారం(జులై 29) అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. 'గవర్నమెంట్ డిఫెన్స్‌లో పడినప్పుడు సీఎం ఏదో పేపర్ పట్టుకొని సభలోకి వచ్చి డైవర్ట్ చేస్తున్నారు. సభా నాయకుడు మిస్ లీడ్ చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల అంశంలో మెటీరియల్‌లో అదర్ దేన్ అగ్రికల్చర్ మీటర్స్ అనే పదాలను కావాలని ఎగరగొట్టి చదివారు. అప్పులు 7 లక్షల కోట్లు అని తప్పుగా చెబుతున్నారు. ఇష్టం వచ్చినట్లు అప్పులు చేయలేదని చెప్పే ప్రయత్నం నేను చేస్తుండగా... మోటర్లకు మీటర్లు పెట్టడానికి సంతకం చేశారని రేవంత్ లేచి సభను మిస్ లీడ్ చేశారు. దబాయింపు చర్యలకు సీఎం పాల్పడుతున్నారు. ఇండియా కూటమి 28 పార్టీల కలయికతో కాంగ్రెస్‌కు ఆ మాత్రం ఎంపీ సీట్లు వచ్చాయి. 28 పార్టీలతో పొత్తు పెట్టుకుంటే కాంగ్రెస్‌కు 21 శాతం ఓట్లు వచ్చాయి. రేవంత్ పనితీరు బాగోలేకపోవడంతోనే మహబూబ్ నగర్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆయన ఎంపీగా గెలిచిన మల్కాజిగిరి పార్లమెంట్‌లో కనీసం ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవలేదు. రేవంత్ సొంత జిల్లాలో లోకల్ బాడి ఎమ్మెల్సీ స్థానం కూడా ఓడిపోయారు. గతంలో 20 మంది ఎమ్మెల్యేలు గెలిచిన కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది. 39 స్థానాలు గెలిచిన బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రాలేదా ? చీమలు పెట్టిన పుట్టలో పాము దురినట్లు రేవంత్ కాంగ్రెస్‌లతో చేరి సీఎం అయ్యారు. అసలు కాంగ్రెస్‌లో హనుమంత్ రావు లాంటి నేతలు ఏమయ్యారు ? జైపాల్ రెడ్డి కనీసం రేవంత్ రెడ్డిని దగ్గరకు కూడా రానివ్వలేదు'అని హరీశ్‌రావు అన్నారు.

# నరకప్రాయ జీవితం..




న్యూఢిల్లీ, జూలై 29 : రావూస్ సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు పోటెత్తి ముగ్గురు అభ్యర్థుల ప్రాణాలను బలి తీసుకున్న నేపథ్యంలో.. ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, సౌకర్యాల లేమిపై అవినాశ్ దూబె అనే విద్యార్థి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాడు. "మేం నరకంలో బతుకుతున్నాం" అంటూ.. రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న కష్టాలను తన లేఖలో వివరించాడు. "సర్.. ఏటా రాజేంద్రనగర్, ముఖర్జీనగర్‌లాంటి ప్రాంతాల్లో వర్షాలు పడితే ఎక్కడికక్కడ నీరు నిలిచిపోతుంది. మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మేం ఏటా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాం. మోకాలిలోతు డ్రెయినేజీ నీటిలో నడవాల్సి వస్తుంది. వాన నీటిలో మురుగు నీరు కలిసిపోతుంది. ఆ నీరు ఒక్కోసారి ఇళ్లల్లోకి కూడా ప్రవేశిస్తుంది. ఈ పరిస్థితుల్లో పరీక్షలకు సిద్ధమవుతున్న మాలాంటి విద్యార్థులందరం నరకప్రాయమైన జీవితం గడుపుతున్నాం. ఇక్కడ విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి భద్రతా లేదని నిన్నటి (శనివారంనాటి) ఘటన నిరూపించింది. ఢిల్లీ ప్రభుత్వం, మునిసిపల్ కార్పొరేషన్ మమ్మల్ని పురుగుల్లా బతికేలా చేస్తున్నాయి. సర్.. ఆరోగ్యకరమైన జీవితం గడుపుతూ చదువుకోవడం మా ప్రాథమిక హక్కు" అని దూబే తన లేఖలో పేర్కొన్నాడు. వరద నీటి సమస్య.. కోచింగ్ సెంటర్లలో చదువుకుంటున్న విద్యార్థుల భద్రతకే ముప్పుగా పరిణమించిందని ఆవేదన వెలిబుచ్చాడు. సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే విద్యార్థులు ఎలాంటి భయమూ లేకుండా చదువుకుని, దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయగలుగుతారని అభిప్రాయపడ్డాడు. రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ వంటి ప్రాంతాల్లో వర్షాకాలంలో నీరు నిలిచిపోయి ప్రజల జీవితం నరకప్రాయం అవుతున్న నేపథ్యంలో.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా సమర్థమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించాలని సీజేఐను దూబే కోరాడు.

**విద్యార్థుల మృతిపై విచారణ కమిటీ**

రాజధాని ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల ప్రాణాలు జలసమాధి అయిన ఘటనపై విచారణకు కేంద్ర హోం శాఖ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ 30 రోజుల్లోగా దీనిపై ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. ఇక, ఈ ఘటనలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం చెల్లించనున్నట్టు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రకటించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే కోచింగ్ సెంటర్ యజమాని, కో–ఆర్డినేటర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు సోమవారం.. ఆ భవన బేస్‌మెంట్ యజమాని సహా మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒక ఎస్‌యూవీ డ్రైవర్ కూడా ఉన్నాడు. ప్రమాదానికి కేంద్రమైన రావూస్ కోచింగ్ సెంటర్ ముందు నుంచి శనివారం సాయంత్రం ఆ ఎస్‌యూవీ వేగంగా వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఆ వాహన వేగం ధాటికి నీరు అలలుగా వెళ్లి గేటును తాకడంతోఅది విరిగిపోయిందని పోలీసులు చెబుతున్నారు. అతడు తన వాహనాన్ని చాలా వేగంగా నడిపాడని.. ఆ రోడ్డులోకి వెళ్లొద్దంటూ వీధివ్యాపారి ఒకరు వారించినా వినిపించుకోలేదని వారు వెల్లడించారు. ఆ వాహనం వెళ్లకముందు రావూస్ స్టడీ సర్కిల్ భవనం గేటు బాగానే ఉందని.. వాహన వేగం ధాటికి నీరు ఉధృతంగా చొచ్చుకురావడంతో అది విరిగిపోయిందని వారు వెల్లడించారు. సోమవారం అరెస్ట్ చేసిన ఐదుగురినీ కోర్టు ఆగస్టు 12 దాకా జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. కాగా.. ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్ ప్రాంతంలో ఉన్న అన్ని కోచింగ్ సెంటర్లలో అధికారులు తనిఖీలు నిర్వహించి.. నిబంధనలు ఉల్లంఘించిన 20 శిక్షణ కేంద్రాల బేస్‌మెంట్లకు సీల్ వేశారు. మరోవైపు.. డ్రైనేజీలో పూడిక తీయకుండా, నీళ్లు నిలిచిపోవడానికి కారణమైన జూనియర్ ఇంజనీర్‌ను ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఉద్యోగం నుంచి తొలగించారు. మరో అసిస్టెంట్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తానియా సోని, శ్రేయ యాదవ్, నెవిన్ డెల్విన్ మృతదేహాలను వారి కుటుంబసభ్యులు స్వస్థలాలకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. తమకు పరిహారం అక్కర్లేదని.. ఈ విషాదానికి బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని నెవిన్ డెల్విన్ తండ్రి విజ్ఞప్తి చేశారు. ముగ్గురు విద్యార్థుల మరణంపై పార్లమెంటు ఉభయసభల్లోనూ ఎంపీలు ఆందోళన చేశారు. రాజ్యసభలో ఈ అంశంపై స్వల్పకాల వ్యవధి చర్చకు అనుమతించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్.. దేశంలో సివిల్ సర్వీస్, ఇంజనీరింగ్, వైద్య పరీక్షలకు శిక్షణనిచ్చే కేంద్రాలు లాభాలు దండుకునే పరిశ్రమలుగా.. గ్యాస్‌చాంబర్లుగా మారిపోయాయని విమర్శించారు. ఆయా సంస్థలు ప్రకటనలకు చేసే ఖర్చుపైనా విచారణ జరిపించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై చర్చించేందుకు అన్ని పార్టీల నాయకులనూ కలుసుకుంటానని ధన్‌ఖడ్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రావూస్ స్టడీ సర్కిల్‌లో ముగ్గురు విద్యార్థుల మరణానికి కారణం కేజ్రీవాల్ ప్రభుత్వమేనని ఆమ్ ఆద్మీ పార్టీ తిరుగుబాటు ఎంపీ స్వాతి మలివాల్ ధ్వజమెత్తారు. ఆమె వాదనను ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ తోసిపుచ్చారు. ఢిల్లీలో ఆ కోచింగ్ సెంటర్లు పాతికేళ్లుగా ఉన్నాయని.. బీజేపీ అధికారంలో ఉన్నప్పుడే వాటికి అనుమతినిచ్చిందని గుర్తుచేశారు. ఢిల్లీలో అధికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లో ఉన్నాయని.. అధికారులెవరూ తమ మాట వినట్లేదని సంజయ్‌సింగ్ తెలిపారు. ఇక లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని లేవనెత్తిన కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్.. కోచింగ్ సెంటర్లు మాఫియాగా మారాయని ఆరోపించారు. ప్రమాదం జరిగిన భవనానికి అగ్నిమాపక శాఖ ఈ నెలలోనే నిరభ్యంతర పత్రం ఇచ్చిన నేపథ్యంలో.. ఆ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులను ఈ ఘటనకు బాధ్యులుగా చేయాలని సమాజ్‌వాదీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇప్పించాలని స్పీకర్‌కు లేఖ రాశారు. ఈ విషాదానికి ఎవరు బాధ్యత వహించాలనే అంశంపై బీజేపీ, ఆప్ నేతల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరుగుతోంది. సోమవారం కొందరు బీజేపీ నేతలు ఢిల్లీలోని ఆప్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆప్ నేతలేమో.. లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు.

**ఫిర్యాదు చేసినా..**

నిబంధనల ఉల్లంఘనపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని విద్యార్థులు మండిపడుతున్నారు. రావూస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌తోపాటు మరికొన్ని కోచింగ్ సెంటర్లలో బేస్‌మెంట్లలో గ్రంథాలయాలు, తరగతిగదులను ఏర్పాటు చేయడంపై జూన్ 26నే తాను అధికారులకు ఫిర్యాదు చేశానని, కానీ ఎవరూ పట్టించుకోలేదని కిశోర్ సింగ్ కుశ్వాహ అనే సివిల్స్ ఆశావహుడు తెలిపారు. ఇక.. ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతికి నిరసనగా సోమవారం వందలాది మంది విద్యార్థులు రావూస్ స్టడీ సర్కిల్ వద్ద ఆందోళనకు దిగారు. "ఇప్పుడు ఎలాంటి చర్యలూ తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగుతాయి. మరింతమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతారు. మమ్మల్ని మేమే కాపాడుకోలేకపోతే భవిష్యత్తులో దేశానికి ఎలా సేవ చేయగలం? ఇతరుల ప్రాణాలను ఎలా కాపాడగలం" అని రాహుల్ శర్మ అనే విద్యార్థి ఆగ్రహంగా ప్రశ్నించారు. విద్యార్థుల నిరసన నేపథ్యంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. విద్యార్థుల మృతికి బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారికి హామీ ఇచ్చారు. కానీ.. విద్యార్థులు శాంతించలేదు. "మాకు న్యాయం కావాలి" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. "పోలీసు బారికేడ్ల వెనకాల నిలబడడం కాదు.. మీరు కూడా ఇటువైపు వచ్చి మాతో కలిసి నిరసన తెలపండి" అని సక్సేనాను ఆహ్వానించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం

జనసముద్రం న్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం. దాచేపల్లి మండలం లోని కేసాలపల్లి గ్రామం లో సోమవారం ఘన వ్యర్థాల నిర్వహణపై ఐటిసి మరియు సెర్ప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ మాడెబోయిన గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఘన వ్యర్థాలలో వృధాగా పోయేది అంటూ ఏమీ ఉండదని, ప్రాసెస్ చేసి వ్యర్థాలు లేకుండా ఆదాయాన్ని సంపాదించవచ్చు అని తెలిపారు. అలాగే తడి, పొడి వ్యర్థాలు విడివిడిగా ఉంచాలని, పొడి వ్యర్థాల తో తడి వ్యర్థాలు కలిసినప్పుడు పొల్యూషన్ ఏర్పడుతుందని తద్వారా అనారోగ్య సమస్యలు వస్తాయని, అనారోగ్య సమస్య లు రాకుండా జీవన ప్రమాణాన్ని ఎక్కువ కాలం పొడిగిం చవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో గురుప్రసాద్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా జరిగిన శుభదిన్ భోజన్(తిథి భోజన్) కార్యక్రమం

జనసముద్రంన్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ నందుశుభదిన్ భోజన్ (తిది భోజన్ )కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దాత పాఠశాల ఛైర్మన్ బి.బాలునాయక్ వారి తండ్రి వాగ్య నాయక్ జ్ఞాపకార్థ కార్యక్రమం సందర్భం గాపాఠశాల విధ్యార్థులకు మంచి విందు భోజనంతో పాటు సగ్గు బియ్యం పాయసంచేయించి వారే స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత బాలు నాయక్ తో పాటు వారి మిత్ర బృందం కటికల బాలకృష్ణ (కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు), మస్తాన్ జానీ ,ఎస్ పి ఆర్ కృష్ణ , కాసుల శంకర్ , బర్మా నాయక్ లు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్లమ్మ మాట్లాడుతూ... ఇటువంటి మంచి పనులు ప్రజల భాగస్వామ్యంతో జరగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా దాత బాలు నాయక్ కి పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.



## ఎలిమెంటరీ స్కూలు లో మధ్యాహ్న భోజనం, గ్రామ చెరువు అక్రమణలను పరిశీలించిన సర్పంచ్ బ్రహ్మ నాయుడు

జనసముద్రంన్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, మండలం.

మాచర్ల మండలం లోని తాళ్లపల్లి గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థులకు సోమవారం తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ బ్రహ్మనాయుడు స్వీట్లు పంచారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు చేసిన అనంతరం గ్రామంలోని చెరువు అక్రమణలను సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు తాళ్లపల్లి సెక్రటరీ వెంకట్రామయ్య, సర్వేయర్, విఆర్వో, గ్రామ నాయకులు బట్టి సత్యనారాయణ ,నాలుగు అమర్ నాగేశ్వరరావు, పగడాల నాగేశ్వరరావు, చింతకాయల ఆంజనేయులు, వెంకటేష్ నాయక్, కొండ బ్రహ్మయ్య, కోరబోయిన రామారావు, సంతోష్ కుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.




## వర్షము వస్తే పిల్లలకూ హాస్టల్ గదిలో ఇబ్బందులు,,తప్పవు?? తక్షణమే పట్టించుకోవాలి లేదా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది

ఏ. పి. టీ. డబ్ల్యూ. అర్. బాలుర పాఠశాల-కొయ్యూరు, లో నిర్మించిన, భ వణములు,30 సంవత్సరాల నుండిఉన్నాయి భవనములు వర్షం వస్తేనీళ్ళు, చెమ్మ చేరి పిల్లలు ఇబ్బందులు తప్పటం లేదు,,దాదాపు 480 మంది పిల్లలు ఉన్నారు ఈ పాఠశాలకోసము నాడు-నేడు పనుల భాగంగా కొంత సొమ్ము ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా పనులు జరగవలసిన భవనములు వున్నవి. విద్యార్థులు యొక్క విద్యకు పెద్దపీట వేస్తామని ప్రతి ప్రభుత్వం మాట్లాడుతున్న మాటలు గొప్పవే ? భవనాలలో వర్షాకాలంలో పిల్లలు పడుతున్న తిప్పలు కూడా చాలా దయనీయమైనవి?జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్, పిఓ, విద్యాశాఖ సంబంధిత అధికారులు పట్టించుకోని ఈ సమస్యలు విద్యాశాఖ మంత్రి దృష్టికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి సహకరించాలి. పురాతన భవనాలు వర్షాలు ఎక్కువ పడినప్పుడు వాటికి అవి కుమిలిపోయే అవకాశాలు కూడా లేకపోలేదు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పట్టించుకుని పరిశీలించి విద్యార్థుల శ్రేయస్ కోసం ఆలోచించి న్యాయం జరిగించాలని పత్రిక మూలంగా కోరుతున్న విద్యార్థులు.

## మూగ జీవులకు తీసిన కరెంటుకు... ఒక అమాయకుడు బలి

**ఏపీఎండిసి.... విద్యుత్ డిపార్ట్మెంట్..... కరెంటు తీసిన వారిని పట్టుకొని.. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి, వీళ్ళ ద్వారా సహాయం చేయించి న్యాయం చేయాలి**

**గిరిజన బిడ్డల పైన పెడుతున్న అక్రమ కేసులును ఆపి నిజమైన నిందితులను అరెస్టు చేయాలి**

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డి హెచ్ పి ఎస్ నాయకులు డిమాండ్ చేశారు...**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 29 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లాఓబులవారిపల్లి మండలం కొర్లకుంట మరియు మంగంపేట పరిధిలో అడవి పందుల కోసం కరెంట్ తీయడం వలన గిరిజన బిడ్డ మరణించిన ఘటనపై ఈరోజు మంగంపేట పంచాయతీ యానాది కాలనీలో చనిపోయిన కుటుంబాన్ని డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి కటారి గోపాల్ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది.. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. డి హెచ్ పి ఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి మోడీ శివయ్య. సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ హాజరు కావడం జరిగినదిఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య. మోడీ శివయ్య మాట్లాడుతూఓబులవారిపల్లి మండలంలో కొర్లకుంట పంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్ 978 భూమి వి సీ సుబ్బారెడ్డి రైతు పొలంలో 11 కెవి కరెంట్ లైన్ ఉండగా అక్కడ గుర్తు తెలియని వ్యక్తులు పందులు. జింకలు. దుప్పులు అయినటువంటి మూగ జీవాలు కోసం రాత్రిపూట కరెంటు తీయడం జరిగింది హరినాథ రెడ్డి యానాది కాలనీలో నివసిస్తుండు వెలుగు రాజా తండ్రి చిన్నయ్య జీవన ఉపాధి కోసం కొర్లకుంట చెరువులోకి చాపల కోసం అడ్డదారిలో పోతూ ఉండగా అక్కడ గుర్తుతెలియని కొందరు మూగ జీవాల కోసం కరెంట్ లైన్ నేల మీద తీసి ఉండగా ఆ కరెంటు తగలుకొని వెలుగు రాజా స్పాట్ లో మరణించడం జరిగినది మూగ జీవుల కోసం కరెంటు తీసిన వారు చనిపోయిన రాజా బాడీని కనపడకుండా చేయాలని నెపముతో అతన్ని తీసుకెళ్లి ఏపీఎండిసి వేస్ట్ మట్టి డ్రంబులో పూడ్చి పెట్టడం జరిగినది.. అతనికి భార్య జ్యోతి. పెద్ద కుమారుడు రమేష్. చిన్న కుమారుడు గంగాధర్ లు ఉన్నారు వీళ్ళు జీవనం కోసం ప్రతిరోజు కష్టపడి బ్రతికేవారు ఇప్పుడు పెద్దదిక్కుగా రాజా చనిపోయినందుకు కుటుంబ సభ్యులు దిక్కు తెలియని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు ఇప్పటికైనా పోలీస్ డిపార్ట్మెంట్ వారు అక్కడ కరెంటు తీసిన వారిని వెంటనే విచారణ జరిపి వారిపై తగి చర్యలు తీసుకుని గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఆరు నెలల క్రితం కొర్లకుంట పంచాయతీలోని మూగ జివాలు కోసం అగ్రవర్ణాలకు సంబంధించిన వారు కరెంటు తీయగా అప్పుడు కూడా బంగ్లా మెట్టుకు సంబంధించి గిరిజన బిడ్డ కు కరెంటు తీగులు తగులుకొని మరణించగా ఇప్పుడు ఉన్న ఓబులవారిపల్లి పెద్ద బాబయ్య ఎస్సై నిజమైన నిందితులను పట్టుకోకుండా గిరిజన బిడ్డలను పట్టుకొని వాళ్లకు శిక్ష వేసి నానా కష్టాలు పెట్టడం అనేది మంచి పద్ధతి కాదని అన్నారు... ఇప్పుడన్నా నిజమైన నిందితులను పట్టుకొని గిరిజన బిడ్డలు భయ భ్రాంతులకు గురి చెయ్యకుండా గిరిజన బిడ్డలకు న్యాయం చేయాలని అన్నారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. డి హెచ్ పి ఎస్ నాయకులు గిరిజన బిడ్డలకు అండగా ఉండి అందరిని కలుపుకుని గిరిజన బిడ్డలకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము అని తెలియజేయడమైనది అంతేకాక ఏపీఎండిసి మరియు కరెంట్ డిపార్ట్మెంట్ వారు మరియు మూగజీవులకు కరెంటు తీసిన వ్యక్తి ద్వారా చనిపోయిన కుటుంబానికి న్యాయం చేయాలని న్యాయం చేపించాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలియజేయడమైనదిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుసిపిఐ ఓబులవారిపల్లె మండల కార్యవర్గ సభ్యులు సి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు..

## ప్రతి నెల 1 తారీఖున జీతాలు చెల్లించాలి



జనసముద్రం న్యూస్, ఉక్కునగరం,విశాఖపట్నం,జూలై29, విశాఖ స్టీల్ ఉద్యోగులకు ప్రతినెల 1వ తారీఖున జీతాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి డిమాండ్ చేశారు. ఈ రోజు ఉదయం జరిగిన కార్యకర్తల సమావేశంలో యు రామస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీకు జీతం చెల్లించడం యాజమాన్య కనీస బాధ్యత అని ఆయన అన్నారు. ఈ బాధ్యతను గాలికొదిలి యాజమాన్యం కరుణ కటాక్షాలతో జీతాలు చెల్లిస్తున్నాయని చెప్పడమంటే"ఎనకటికి ఎవడో ఆలికి అన్నం పెడుతున్నాను" అన్న చందంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. సకాలంలో జీతాలు చెల్లించని కారణంగా బ్యాంకు లోనులపై డిఫాల్ట్ అవుతూ కార్మికులు తీవ్ర మనస్థాపానికి గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తన వద్ద డబ్బు లేదని కార్మికులను మభ్యపెడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించకుండా, పి ఎఫ్, త్రిఫ్ట్ సొమ్ము జమచేయకుండ ఆ సొమ్మును యాజమాన్యం పెట్టుబడిగా వినియోగించుకోవడం దుర్మార్గం అని అధ్యక్షులు వై టి దాస్ అన్నారు. ప్రతి నెల 1 వ తేదీన జీతాలు చెలించాలనే ప్రధాన డిమాండ్ తో రేపు(30-7-24) స్టీల్ ప్లాంట్ ఈడి (వర్క్స్) భవనం ఎదుట ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీనిలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకటో తారీకు జీతాలు ఇవ్వకు ంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు కె గంగాధర్, నీలకంఠం, బొంజు బాబు, శ్రీనివాసరెడ్డి, కొండబాబు, దుర్గాప్రసాద్, పెంటయ్య తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలలో భాగంగా పాఠశాల లోశుబదిన్ భోజన్ కార్యక్రమం



ఏలూరు జిల్లా, పోలవరం జనసముద్రం న్యూస్ జూలై 29శిక్షా సప్తాహ్ విద్యా వారోత్స వాలలో భాగంగా సోమవారం పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో శుబదిన్ భోజన్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జనసేన పోలవరం మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని,ఉపాధ్యక్షులు తెలగం శెట్టి రాము, మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి సహాయ సహకారాలతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పథకంలో సోమవారం మెనూతో పాటు అదనంగా పెరుగు, అరటిపళ్ళు వేసి పాఠశాల విద్యార్థులకు, విద్యార్థులు తల్లిదండ్రులకు, విద్యా కమిటీ సభ్యులకు, జన సైనికులకు భోజనాలు వడ్డించారు.ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని మాట్లాడుతూ ఆంధ్ర అన్నపూర్ణ గా పేరుగాంచిన డొక్కా సీతమ్మ పేరు మీద డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పథకం అని పేరు పెట్టడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఆమె పేరు నిలబెట్టి విధంగా విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, మండల ఉపాధ్యక్షులు తెలగం శెట్టి రాము, మండల ప్రధానకార్యదర్శి చీకట్ల సాయి, టౌన్ ఉపాధ్యక్షుడు బండి బాబి,మండల సంయుక్త కార్యదర్శి కొణతాల సురేష్, మండల సంయుక్త కార్యదర్శి ఉడత గణేష్, దేవి శెట్టి అశోక్, చెంచాని ప్రసాద్, కుడిదల శ్రీను, సత్తిబాబు, మణికంఠ, సిద్దికళ్యాణ్, విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహమ్మద్ వలి, పూర్ణిమ చంద్రకళ, పాఠశాల హెచ్ఎం లక్ష్మీకాంతం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..



## జగనన్న గోరు ముద్ద పథకాన్ని"డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం" గా పేరు మార్చిన ఏపీ ప్రభుత్వం

జనసముద్రంన్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. కారంపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు గత ప్రభుత్వంలో వారి యొక్క పేర్లు పెట్టుకోవడానికి డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ ఖండించి రాష్ట్ర సంక్షేమ పథకాలలో మార్పు కొరకు గతంలో ఉన్న జగనన్న గోరుముద్ద అనే పథకాన్ని మార్చుతూ తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరి జిల్లాలో నిత్య అన్నదాత గాను, అన్నపూర్ణ గాను ప్రసిద్ధి చెందిన వ్యక్తి డొక్కా సీతమ్మ. ఆమె పేరు తో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" గా ఏపీ ప్రభుత్వం సోమవారం పేరు మార్చటం జరిగింది. ఆమె అందరికీ స్ఫూర్తిదాతగాను ఈ ఆలోచన మేరకు మరియు భారతీయ సంప్రదాయంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పేర్కొనడం మనం వింటున్నాము, అన్నదానానికి మించిన దానం లేదని విశ్వసించి ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టడమే ధ్యేయంగా అతిథి దేవోభవ అన్న పదానికి ఉదాహరణగా నిలిచిన వ్యక్తి డొక్కా సీతమ్మ. ఆమె ని గుర్తు చేసుకుంటూ ఈ పథకానికి సహకరించినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కారంపూడి జనసేన పార్టీ నాయకులు పాలెపోగు బాబు , మిరియాల అశోక్ , కొండా పవన్ , పలిశెట్టి వినయ్ గణేష్ ( పండు) పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు అందించి ప్రిన్సిపాల్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## కోడూరు రాజంపేట నియోజకవర్గాలకు గాలేరు నగిరి పూర్తి చేసి నీరు అందించాలి

చిట్వేలి జనసముద్ర జులై 29 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కోడూరు, రాజంపేట నియోజకవర్గ లకు గాలేరు నగిరి జీవనాడి. కోడూరు, రాజంపేట నియోజకవర్గాలలో సాధారణంగా అక్టోబర్, నవంబర్ నెలలో వర్షాలు పడతాయి .జూన్, జూలై నెలల నుండి త్రాగునీరు సాగునీటికి ఈ ప్రాంతంలో కొరత వస్తుంది ఇదే సమయంలో కృష్ణా గోదావరి నదులు ప్రవహిస్తూ ఉంటాయి. ఆ నీటిని గాలేరు నగిరి ద్వారా రాజంపేట, కోడూరు నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి త్రాగునీటికి సాగునీటికి కొరత ఉండదు. ప్రభుత్వం గాలేరు నగిరి ప్రాజెక్టు పనిని త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంతానికి నీరు అందించాలి .అలాగే 50 సంవత్సరాల నిండిన ప్రతి రైతుకు పెన్షన్లు ఇవ్వాలి .ఇప్పటికే సుమారు 70 శాతం మందికి ఓల్డ్ ఏజ్ పెన్షన్ రూపంలో పెన్షన్లు అందుతున్నాయి మిగిలిన 30 శాతం మంది కూడా పెన్షన్లు మంజూరు చేయడం ద్వారా రైతు కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. దీనివలన ప్రభుత్వానికి అతి తక్కువ రూపంలో ఆర్థిక భారం పడే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం పై రెండిటిని పరిశీలించి వీటిని అమలు జరపాలి అని మలిశెట్టి రాహుల్ అన్నారు.పాల్గొన్నవారు:మలిశెట్టి వెంకటయ్య అంగడి నారాయణ ఎడ్ల వెంకటసుబ్బయ్య కే వెంకటయ్య చలపతి శ్రీనివాసులు పాల్గొన్నారు



## ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు తీపికబురు

## హెచ్‌వోడీ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏను పెంచుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం

జనసముద్రంన్యూస్, జులై 29, అమరావతి.

ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు తీపికబురు అందించారు. సచివాలయ, హెచ్‌వోడీ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏను పెంచుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ఉన్న 16 శాతం హెచ్‌ఆర్‌ఏను 24 శాతానికి పెంచింది. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మొత్తం రూ.25వేలకు మించకుండా వర్తింపజేయాలని ఆర్థిక శాఖ కార్యదర్శి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 12వ పీఆర్సీ సిఫారసులు ఇంకా రానందున.. 2025 జూన్ వరకు ఈ హెచ్‌ఆర్‌ఏ అమలు చేయనున్నట్లు చెప్పారు.

## జయ వర్ధన్ మృతి కుటుంబానికి మిగిల్చింది కన్నీటి గాధ?

## -ప్రభుత్వం పట్టించుకో ని వెంటనే కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలనీ, గ్రామప్రజలు డిమాండ్ ??



జన సముద్రం న్యూస్ తేదీ 29అల్లూరి, సీతారామరాజు జిల్లా ఇంఛార్జి:- డి ఎం కె స్వామీ కొయ్యూరు మండలం,,శర భ న్నపాలెం గ్రామవాసి రీ మెలా జయ వర్ధన్ మృతి తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు, బంధువులకు ,స్నేహితులకు కన్నీటి గాధగా మిగిల్చింది. ఈ మరణానికి కారణం, జాతీయ రహదారి 516-ఈ నిర్మాణం.పాత వంతెనలు కూల్చి, క్రొత్త వంతెన నిర్మాణ క్రమంలో పనులు జరుగుచుండగా, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక వంతుల నిర్మించడం జరిగింది. ఈ మధ్యకాలంలో తుఫాను ప్రభావం వల్ల తాత్కాలిక వంతులన్నీ కొట్టుకొని పోయే పరిస్థితి. అదే సమయంలో ప్రయాణం చేసి వచ్చిన జయవర్ధన్ ప్రతికూల పరిస్థితుల్లో ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక, ప్రయాణం చేయుటకు తెగించి తుఫాను ప్రభావం వలన వేగముగా ప్రవహించే వాగుదిగటం వలన మరణానికి మూల కారణం. పాత వంతెనలు ఉండి క్రొత్తవంతులు నిర్మించే క్రమంలో పనులు ప్రారంభించి ఉంటే ప్రాణానికి నష్టం కలిగి ఉండేది కాదేమో! గ్రామస్తుల ఆవేదన, కాబట్టి మమ్ములను పెంచతాడు అని ఆధారపడిన కుమారుడే దూరంఅవటం వారసున్ని కోల్పోయిన తల్లిదండ్రులు గుండెకు ఆవేదనే మిగిలింది. ఈ గాయాన్ని ఎవరు మాన్పగలరు ఈ బాధని ఎవరు తీర్చగలరు,, జవర్ధన్ విడిచి వలన తల్లిదండ్రులకు తుఫాను ప్రభావం వలన జరిగిన సంఘటన నిమిత్తం ఆలోచించి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలనీ పత్రిక మూలముగా ప్రజలు తెలియజేయడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కుటుంబానికి ఆర్థిక సాయం ప్రభుత్వం ద్వారా అందించబడేలా సహాయ సహకారాలు అందించాలని శర భ న్నపాలెం గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే వారం రోజులైనా కనబడిన మృతదేహాన్ని వెతికి బయటకు తీయటానికి సహకరించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, సిబ్బంది, కొయ్యూరు ఎస్సై రామకృష్ణ, మంప ఎస్సై లోకేష్, పోలీస్ సిబ్బంది. ఎస్. డి.అర్.ఎఫ్.టీమ్ నకు వివిధ శాఖల అధికారులకు సభ్యులందరికీ. కృతజ్ఞతలు , ధన్యవాదాలుతెలుపుతున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ఎంపిక

జనసముద్రంన్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, మాచర్ల.

ఆగస్టు 17, 18, 19 తేదీల్లో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు సెయింట్ ఆన్స ఇంగ్లీష్ మీడియం విద్యార్థులైన కార్తీక్, బాలాజీ, పార్ధసారథి, విజయ పవన్ నాయక్ మరియు గణేష్ ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత, పిఈటి మత్తె కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత ఎంపికైన విద్యార్థుల గురించి మాట్లాడుతూ మీరు చదువులతో పాటు ఆటల్లోనూ బాగా రాణించాలని, అలాగే జాతీయస్థాయిలో ఎంపికై, స్కూల్ కి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తర్వాత విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ ఉపాధ్యాయులు సంతోష్, వెంకట్, రత్న ప్రకాష్, వినేష్,మణికంఠ, నాగేశ్వరరావు, వరప్రసాద్, శౌరి రాజు, చైతన్య, కొండలు మరియు ఇతర విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన మై భీ బేకరీ మొదటి వార్షికోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.

మాచర్ల పట్టణంలో నెలకొల్పిన మై బీ బేకరీ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, మాచర్ల పట్టణ తెలుగు యువత అధ్యక్షులు బాబు ఖాన్, సయ్యద్ అన్వర్ భాష,షేక్ నాగురు భాష మరియు మాచర్ల నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు హాజరయ్యారు. రింగ్ రోడ్డు మై బీ బ్రాంచ్ నందు నిర్వహించిన వార్షికోత్సవాల్లో ముఖ్య అతిథులు కేక్ కట్ చేసి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కోరిన వరాలు అందిస్తున్న జీవనజ్యోతి ఆనంద్ నిలయం




రైల్వే కోడూర్, జన సముద్రం న్యూస్, జూలై 29. ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్కావారిపల్లి క్రాస్ రోడ్డు నుండి రెండున్నర కిలోమీటర్ల దూరంలో కాశీనగరం అప్పారావు సర్కిల్ లో వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఏ కోరికతో అన్నదానం జరిపించిన ఆ కోరిక వెంటనే తీరుతుంది అని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్యాన్నదాన ఆశ్రమంలో అన్నదానం జరిపించిన దాతలు ప్రతి ఒక్కరూ చెప్పుచున్నారు. ఎంతో కాలంగా వివాహ సంబంధాలు కుదరక ఇబ్బంది పడుతున్న వారు, విద్యావంతులు ఉద్యోగాలు కోసం ఇబ్బంది పడుతున్న వారు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వ్యాపారాలలో నష్టపోయి ఇబ్బంది పడుతున్న వారు చిన్నపిల్లలు విద్యలో వెనుకు పడుతున్న వారు సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న వారు ఇలా ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్న వారు జీవనజ్యోతి ఆనంద నిలయం ద్వారా వారి ఇబ్బందులను వైదలిగించుకొనుటకు గొప్ప అవకాశం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం ద్వారా ఎన్నో అద్భుతాలు జరుగుతున్నట్లు అన్నదానం జరిపించిన దాతలు జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రత్యేకంగా సందర్శించి ఎంతోమంది తెలియచేస్తున్నారు వివాహం జరిగి కొందరికి 10 పది సంవత్సరములు అయిన సంతానం కలగక పోక జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్నదానం జరిపించిన సంవత్సరంలోపు పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. వారి ఆనందమునకు అవధులు లేకుండా ఉండెను. అలాగే నిరుద్యోగులు ఉద్యోగం కొరకు చేయని ప్రయత్నం అంటూ లేకపోగా



చివరిగా వారి తల్లిదండ్రులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్నదానం జరిపించిన ఆరు నెలల లోపు మంచి ఎం ఎన్ సి కంపెనీలో ఉద్యోగం లభించింది. ఇవి కొన్ని మాత్రమే ఇలాంటివి ఎన్నో అద్భుతాలు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించిన వారికి ముక్కోటి దేవతల ఆశీర్వాదాలు అన్నదానం జరిపిస్తున్న వారికి నిండుగా తోడై వారు కోరుకున్న వరాలను అందిస్తున్న సాక్షాలు అన్నదానం జరిపిస్తున్న ఎంతోమంది ఆనంద నిలయం సందర్శించి నిత్యవసర సరుకులను అందిస్తున్నారు ఎవరైనా ఎటువంటి శుభకార్యాలైన మరియు ఇతర కార్యములైన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అన్నదానం చేయదలచిన వారు ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలసి నదిగా కోరుచున్నాము.970310575590141842798501005384

## మత్తు పదార్థాల మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలి: గుడివాడ డిఎస్పి శ్రీకాంత్

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.29.పోలీసులు మరియు ప్రజల పరస్పర సహకారంతో గుడివాడ పట్టణంలో మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టాలని డి.ఎస్.పి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గుడివాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీవోస్ హోమ్ లో పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ... ..మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం బీటెక్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆటో డ్రైవర్ల పిల్లలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలను డిఎస్పి శ్రీకాంత్ విద్యార్థులకు అందజేశారు. క్రమశిక్షణతో ఆటో నడుపుతూ కష్టపడి పిల్లలను చదివించుకుంటున్న ఆటో డ్రైవర్లను ప్రోత్సహించేందుకు నగదు పురస్కారాలను అందించడం జరిగిందని..... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని దేశ ఉన్నతలో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సి.ఐ ఎల్ రమేష్, టూ టౌన్ సీ.ఐ నాగ దుర్గారావు, ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ రత్న రాజు మరియు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.





## 25వ వార్డు, లింగాపురం కాలనీల లోని సైడు కాలువల్లో మట్టి పూడికతీత, కంపచెట్లు తొలగింపు

జనసముద్రంన్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, మాచర్ల. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశానుసారం , పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు ల సహకారంతో మాచర్ల పట్టణంలోని 25 వ వార్డు చెన్నకేశవ స్వామి గుడి వెనుక, లింగాపురం కాలనీ లో మురికి కాలువలో అధ్వనంగా పేరుకుపోయి ఉన్న, చెత్త, కాలువలోని చెట్లను జేసీబి తో తీసివేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు టీడీపీ అధ్యక్షులు దొడ్డా చందు , సచివాలయ అధికారులు, జనసేన లక్ష్మణ్ %ఉ% అమర్, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు , టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి,మైనారిటీ నాయకులు మైనా పాల్గొన్నారు.



## ఏపీ పర్యాటకానికి “పరిశ్రమ హెూదా” కల్పించాలి

## - ఏపీ టూరిజం అసోసియేషన్ అధ్యక్షుడు డా” కాకాని తరుణ్

29-07-2024: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడటూరిజం , హాస్పిటాలిటీ అసోసియేషన్‌ల సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఎపి హెూట ల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్‌వీఎస్ స్వామితో పాటు ఎపి టూరిజం అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ తరుణ్ కాకాని సెంట్రల్ లేబర్ బోర్డ్ ఛైర్మన్ వి శ్రీనివాస్ నాయుడును సత్కరించారు. విజయవాడలోని హయత్ హెూటల్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, హాస్పిటాలిటీ సెక్టార్‌కి తగ్గింపుపై తాము కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి మురుగన్‌కు ఒక ప్రతిపాదన సమర్పించామని అదే ఉత్తరం వి శ్రీనివాస నాయుడుకి అతని మంచి కార్యాలయాల ద్వారా ఫార్వార్డ్ చేయమని ఇవ్వబడింది. పర్యాటక సంస్థలు ఎంఎస్‌ఎంఈ ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే క్రెడిట్ గ్యారెంటీ పథకాలను పొందేలా పర్యాటకానికి పరిశ్రమ హెూదా కల్పించాలని ఏపీ టూరిజం అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ తరుణ్ కాకాని డిమాండ్ చేశారు.



## అటవీశాఖ అధికారులపై రాళ్లతో దాడి, ఇద్దరు అధికారులకు తీవ్ర గాయాలు

జనసముద్రంన్యూస్, జులై 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

పంగోలియన్ స్మగ్లింగ్ చేస్తున్న ముఠాలోని సభ్యుడి నీ అదుపులోకి తీసుకొని వస్తుండగా మార్గమధ్యలోని గొట్టిపాళ్ళ గ్రామ శివారులో నిందితుల బంధువులు ,నిందితుడు ని విడిపించేందుకు అటవీశాఖ అధికారుల వాహనం పై రాళ్లతో దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో వైల్డ్ లైఫ్ రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి, బీట్ ఆఫీసర్ మహేష్ బాబుకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.ఈ ఘటనపై వెల్దుర్తి పోలీసులకు అటవీ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు.



## పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ పి.అరుణ్ బాబు కి ఘనసత్కారం చేసిన డీ.బి.ఎస్.ఎస్.ఎస్ నాయకులు

జనసముద్రంన్యూస్, జులై 29 , పల్నాడు జిల్లా, మాచర్ల.

పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ గా ది.07-07-2024 న బాధ్యతలు చేపట్టిన పి.అరుణ్ బాబు ని ది.29-07-2024 అనగా శనివారం దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం (డి.బి.ఎస్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూల బొకేలుతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం (డి.బి.ఎస్.ఎస్.ఎస్)రాష్ట్ర అధ్యక్షులుకుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ ల సాధారణ బదిలీలో భాగంగా పల్నాడు జిల్లాకు నూతన కలెక్టర్ గా పి. అరుణ్ బాబు రావడం గర్వంగా ఉందని,గతంలో నరసరావుపేట,గురజాల రెవిన్యూ డివిజన్లలో పనిచేసిన అనుభవం ప్రజల యొక్క మన్ననలను పొందారని, పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడం తోపాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే సమర్థవంతమైన యంగ్ డైనమిక్ కలెక్టర్ పల్నాడు జిల్లాకు రావటం పట్ల జిల్లా వాసులంతా హర్షించదగ్గ విషయమని అన్నారు.అభినందనలు తెలియజేసిన వారిలో బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గం మహిళా నాయకురాలు కొరదల జ్యోతి,మహిళా కార్యకర్త రమావత్ మంగి, హెచ్ టీవీ న్యూస్ అధినేత మెట్రో శ్యామ్, మీడియా మిత్ర ఎడిటర్ కొనిజేటి రమేష్ తదితరులు ఉన్నారు.




## డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి:ఏసీపీ రవికిరణ్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని భువనగిరి ఏసీపీ రవికిరణ్ రెడ్డి అన్నారు.డ్రగ్స్ నివారణకై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు అనే పోస్టర్ను సోమవారం ఆవిష్కరించారు.ఏసీపీ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## కేంద్ర బడ్జెట్ పై ద్వారకా తిరుమల మండలంలో రైతులు నిరసన

జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం) ఏం.నాగులపల్లి, జులై 29: ద్వారకాతిరుమల మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎం నాగులపల్లి లో కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం చేసి రైతుల నిరసన వ్యక్తం చేశారు. మద్దతుదల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, రైతు రుణాలు మాఫీ చేయాలంటూనినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి కట్టాభాస్కరరావు,మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో ఎరువులు సబ్సిడీపై కోత పెట్టడం అన్యాయమన్నారు. రైతుల కోరుకున్న విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు పన్ను రాయితీలు ప్రకటించి సామాన్య మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారాలు పెంచడం తగదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికినిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



## మంగపతి బోదు పూడిక తీత తీయించాలి. ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్న రైతులు

ఏలూరు జిల్లా, పోలవరం మండలం, జన సముద్రంన్యూస్ 29పోలవరం మండలం కొత్త పట్టిసీమ మంగపతి బోదు పూడిపోవడంతో సుమారు 3000 ఎకరాలకు సాగునీరు అందక పంటలు నష్టపోతున్నామని మంగపతి బోదు ఆయ కట్ట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాత పట్టిసీమలో చెల్లాయమ్మ చెరువు పూడిపోవడంతో సుమారు 600 ఎకరాలకు సాగునీరు అందడం లేదని రైతులు చెబుతున్నారు.మార్చి నెలలో ఉపాధి హామీ కూలీలతో మంగపతి బోదు పూడికతీత తీయించడం జరిగిందని ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు కొవ్వాడ కాలవ పొంగి ప్రవహించడంతో మెటలు వేయడంతో మంగపతి బోదు కు నీరు రావడంలేదని రైతులు చెబుతున్నారు. మంగపతి బోదు మెరక అవడంతో మంగళగడ్డ వాల్ ద్వారా వచ్చే నీరు మంగపతి బోధకు రాకుండా కొవ్వాడకాలంలోకి వెళ్ళిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. జెసిబి లు సహాయంతో యుద్ధ ప్రాతిపదికన మంగపతి బోదు పూడికతీత తీయించి సకాలంలో పంట పొలాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు..



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువత కార్యదర్శిగా పిట్టల రజినీకాంత్.

చిగురుమామిడి జన సముద్రం న్యూస్ జూలై 29,2024: బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా రేకొండ గ్రామానికి చెందిన పిట్టల రజినీకాంత్ ను జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్ నియామకం చేశారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్ ఆదేశానుసారం పదవి భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పిట్టల రజినీకాంత్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వములో యువజన విభాగం పటిష్టత కోసం, బీసీ కులాల సమగ్రాభివృద్ధి కోసం పాటు పడుతానన్నారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, యువజన సంఘం ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్, శీలం అజయ్, యువజన నగర కార్యదర్శి శివ తదితర బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.




## ఢిల్లీ లోని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ భవన్ ముందు మూడవ రోజుకు చేరుకున్న ఆందోళన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై: 29 లంబాడి గిరిజనులకు గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన జేఏసీ అశోక్ రాథోడ్, బాబురామ్ నాయక్, లకపతి నాయక్, శివ నాయక్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం మూడవ రోజుకు చేరుకుంది. సోమవారం ఢిల్లీలోని ( ఎ ఐ సి సి ) కార్యాలయం వద్ద గిరిజన లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష సోమవారం కూడా కొనసాగింది. తండాలు అభివృద్ధి చెందాలంటే గిరిజనులకే గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని ప్లేకాడ్ లతో నిరసన కార్యక్రమం చేస్తున్నామని నంగావత్ భాస్కర్ నాయక్ తెలిపారు. గిరిజన లంబాడి లకు రాష్ట్ర క్యాబినేట్లో మంత్రి పదవి ఇచ్చేవరకు మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని లంబాడి సంఘాల జేఏసీ తెలిపారు.

# బిజెపి గిరిజన మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

### -ప్రభుత్వ గిరిజన బాల బాలికల వసతి గృహాలను సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్న గిరిజన మోర్చా నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీరా కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రభుత్వ గిరిజన బాల బాలికల వసతి గృహాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్,డిటిడిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పట్టణంలో గిరిజన బాల బాలికల హాస్టల్లో డంపింగ్ యార్డ్ లేకుండా డంపింగ్ లేకపోవడం వల్ల విద్యార్థి విద్యార్థులు విష జరాలతో ఇబ్బందులు పడుతావున్నారు.అదే కాకుండా జాతీయ రహదారి కింద ఉన్న డ్రైనేజీ మోరిలో నుండి ఎల్లమ్మ గుడి వద్ద వచ్చే భక్తులు కోళ్లను మేకలను మొక్కులు చెల్లించే క్రమంలో తద్వారా వచ్చే రక్తము చర్మము మురికి మొత్తం గిరిజన బాలుల హాస్టల్లోకి రావడంతో నిలువ ఉండడం జరుగుతుంది.కావున దోమలు,పందులు,ఈగలు రావడంతో దుర్వాసన రావడంతో పాటు అనేక విష జ్వరాలు విద్యార్థి విద్యార్థులకు మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ మరియు సీజనల్ వ్యాధులు రావడం జరుగుతోంది.ఇట్టి సమస్య వల్ల విద్యార్థులు చదువు కోలేకపోతున్నారు .సమస్యలపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్,గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజు నాయక్,ఉపాధ్యక్షులు భానోత్ శంకర్ నాయక్,అశోక్ నాయక్,బానోత్ బిచ్చా నాయక్,భానోత్ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుకు చైర్మన్ డయల్ యువర్ చైర్మన్ సిసి రోడ్డు ను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



జనసముద్రం భువనగిరి టౌన్:-భువనగిరి పట్టణంలోని అన్ని వార్డులకు కలిపి సి.సి. రోడ్డు మరియు డ్రైన్ నిర్వహణ పనుల నిమిత్తం రూ. 20.00 లక్షలు, జనరల్ ఫండ్ నిధులు కేటాయించడం జరిగింది భువనగిరి మున్సిపల్ చైర్మన్ గారు మన వార్డుకు మన చైర్మన్ కార్యక్రమం ద్వారా పర్యటిస్తున్నప్పుడు అక్కడ ఉన్న శెట్టి బాలయ్య యాదవ్ గారు తన ఇంటి ముందు రోడ్డు కరాబై చాలామంది బండ్లపై నుండి పడి దెబ్బలు తగిలించుకుంటున్నారని చెప్పడం అక్కడ సిసి షాపును వేయాలని చెప్పి కోరడం తోటి ఈరోజు వారి విజ్ఞప్తి మేరకు అక్కడ పైప్ లైన్ సీసీ వేయడం జరిగింది అలాగే డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమంలో వేసి దానిపై మొరం పోసారని అటు మరణం వర్షాలకు కొట్టుకొని పోతుంది దానిపై చేసిన వేయాలని చెప్పి కోరడంతో వారి విజ్ఞప్తి కొరకు 30వ వార్డులో యూజీడి పైప్లైన్ పై సీసీ ని వేయడం జరిగింది అలాగే 15 వ వార్డులో డయల్ యువర్ ఛైర్మెన్ ద్వారా బట్టు నరసింహారావు గారు తన ఇంటి ముందు 30 మీటర్ల సిసి రోడ్ కరాబ్ అయి ఉండి ఇబ్బంది అవుతుంది ప్రజలకు అని చెప్పి వారు చెప్పడంతోటి అక్కడ కూడా ఈరోజు సిసి రోడ్ను నిర్మాణం చేయడం జరిగింది . ఇవన్నీ కూడా మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా చేస్తున్నామని నేడు స్థానిక 15, 28 మరియు 30వ వార్డు యందు సి.సి. రోడ్డు ప్యాచ్ వర్క్ పనులకు చైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టి వేంకటేశ్వర్లు స్థానిక వార్డు సభ్యులు నాజీయ రహమాన్ , కైరంకొండ వేంకటేశ్ , మొహమ్మద్ ఖాజా అజీముద్దీన్ కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాయకులు శ్రీ మొహమాద్ సలావుద్దీన్ గారు, పోలిశెట్టి అనిల్ గారు పస్తువుల సాయి కిరణ్ గారు సన్నీ మరియు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ గారు అలాగే కైరంకొండ రాజుగారు గౌస్ బాయ్ ఇతర ముఖ్య నాయకులు మరియు శెట్టి బాలయ్య యాదవ్ పోలిశెట్టి అనిల్ వార్డు ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భాగ్యనగరం అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.

### ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



జనసముద్రం: యాదాద్రికాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్ మహానగరంలోని అతిపురాతన కట్టడం చార్మినార్ ఆగ్నేయ భాగంలో కలిగి ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి గుడిని క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు బడంపేట మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, పడిగేల ప్రదీప్ లు పాల్గొన్నారు.ఆషాడ మాసం మొదటి వారంలో గోల్కొండ కోట బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, అనంతరం హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాల్లోని ఆలయాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలను నిర్వహించబడుతాయని, అందుకు మా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు.1813లో హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలో ప్రాణాంతక ప్లేగు వ్యాధి జంట నగరాలలో విజృంభించడంతో అప్పట్లో ఈ ప్రాంత ప్రజలందరూ మాతృదేవతలను పూజించడంతో వ్యాధి తగ్గిందని ఆయన గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు సాంప్రదాయ సిద్ధంగా ప్రతి ఆశలమాసాలో భాగ్యనగరమంత బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. అమ్మవారి ఆకాంక్షల అనుగుణంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు పూజించారు. పేదలకు రైతన్నలకు అండగా ఉండటమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని కోమటిరెడ్డి తెలిపారు.



## రోడ్లపైకి పశువులు రాకుండా వాటి యజమానులు చూసుకోవాలని హెచ్చరించారు. ఈ ఓ రాహుల్.

జన్నారం మండల రిపోర్టర్ జన సముద్రం న్యూస్ జులై 29 మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలం పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లపైకి పశువులు రాకుండా వాటి యజమానులు చూసుకోవాలని జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ హెచ్చరించారు.సోమవారం ఉదయం ఆయన మాట్లాడుతూ జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై పశువుల సంచారంతో ప్రజలకు వాహనాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.ఆ పశువుల యజమానుల ఇళ్ళలో కట్టి వేయాలని సూచించారు.ఒకవేళ పశువులు రోడ్లపైకి వస్తే బంజరు దొడ్డిలో వేసి ఒక్కో పశువుకు వెయ్యి రూపాయలు చొప్పున ఆ పశువుల యజమానులకు జరిమానా విధిస్తామని అన్నారు.



## సబ్బని వెంకట్ ని కలిసి సన్మానించిన అగ్ని ప్రమాద బాధితులు

/జనసముద్రం న్యూస్ కరీంనగర్//హుజూరాబాద్// ప్రముఖ సామాజికవేత్త హుజురాబాద్ మండలం సిర్సపల్లి వాస్తవ్యులు సబ్బని వెంకట్ ని ఇటీవల హుజురాబాద్ పట్టణంలో పాపారావు బొంద వద్ద అగ్నికి ఆహుతైన పండ్ల దుకాణాల యజమానులు సబ్బని వెంకట్ ని కలిసి వారు చేసిన ఆర్థిక సాయం గురించి మాట్లాడి వారిని మనస్ఫూర్తిగా అభినందించడం జరిగినది.మరియు శాలువాతో సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ మరియు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సబ్బని వెంకట్ అభిమానులు పాల్గొనడం జరిగినది




## మానవత్వం చాటుకున్న స్నేహబంధం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):ఇరువది రోజుల కింద బుర్ర రాజు బ్రెయిన్ ట్యూమర్ జబ్బుతో మరణిచాడు ఈ సందర్భంగా వారి కుటుంబన్ని పరామర్శించి ప్రతిభ విద్యానికేతన్ స్కూల్ లో రాజుతో పాటు చదువుకున్న 10వ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి కలెక్ట్ చేసిన రూ .1,04,000 తోటి జూనియర్స్ ఉపాధ్యాయులు ఇతర ఫ్రెండ్స్ కలిసి లక్షా 28,300 కలిపి మొత్తం 1,32,300 పోస్ట్ ఆఫీస్ లో ఆడపిల్లలద్దరి పేరు మీద ఒక్కొక్కరికి 66000/- రూపాయలు ఫిక్స్ చేయడం జరిగింది. దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి, ముందుకొచ్చిన ప్రతిభా విద్యానికేతన్ ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసిన రాజు కుటుంబ సభ్యులు.



## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందించిన గాయపాక భాస్కర్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన గద్దె బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కావున కీర్తిశేషులు గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పాల భాస్కర్ గాయపాక వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నరసింహ ముదిరాజ్,నకిర్తా అశోక్,ఇటుకల నవీన్,కుంభం వెంకటయ్య,బూరుగుపల్లి సద్గుణ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## అద్వానంగా ఉన్న రోడ్డు కి మరమత్తులు చేయించిన మద్దుల ప్రశాంత్

//జన సముద్రం న్యూస్ హుజూరాబాద్//

వీణవంక మండలంలోని లస్మక్కపల్లి ప్రధాన రహదారిపై గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డు బురద మయంగా మారింది. అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన సొంత ఖర్చులతో నాలుగు ట్రాక్టర్లు, రెండు టిప్పర్ల మొరం తీసుకువచ్చి , శుభ్రం చేశాడు. మొరం పోసేవారు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయవలసిన నాయకులు పట్టించుకోవడం లేదు అని అందుకే గ్రామ అవసరం దృష్ట ముందుకు వచ్చి నా సొంత ఖర్చుతో చేయించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు..



## బత్తుల వీరయ్య మృతి బాధాకరం

### పచ్చిపాల వేణు యాదవ్

మునగాల జనసముద్రం ప్రతినిధి జులై 29మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన మునగాల మండలం బిఆర్ఎస్ నాయకుడు,రేపాల మాజీ ఎంపీటీసీ బత్తుల ఉష,శ్రీనివాస్ యాదవ్, తండ్రిగారైన బత్తుల వీరయ్య గతవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది ఆయన మరణ వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్ సోమవారం రోజు బత్తుల వీరయ్య చిత్రపటానికి నివాళు లర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, రేపాల దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ పందిరి పుల్లారెడ్డి ... బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, శశిధర్ రెడ్డి యువసేన నాయకులు రావి, రవి , ఆలీ బాబు లింగయ్య గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## నూతన ఎస్సై ప్రవీణ్ కుమార్ ని కలిసిన "అంబేద్కర్ యువజన సంఘం విజయరాఘవపురం"

మునగాల: జనసముద్రం ప్రతినిధి జులై 29మునగాల:మండలకేంద్రంలో నూతనంగా పదవిబాధ్యతలు చేపట్టిన ఎస్సై భూమగళ్ల ప్రవీణ్ కుమార్, నీ మండలపరిధిలోని విజయం ాఘవపురం గ్రామఅంబేద్కర్ యువజనసంఘం సభ్యులుకలిసిస్వాగతంపలికి ఘనంగా సన్మానిం చారు, అంబేద్కర్ యువజ నసంఘంఅధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమంలో,అంబేద్కర్ యువజనసంఘంగౌరవఅధ్యక్షులు రెమిడాలలిం గయ్య,మాజీ ఉపసర్ప ంచ్ కత్తి కోటయ్య,కాంగ్రెస్ పార్టీ మండలసహాయకార్యదర్శి సోమపంగు బుచ్చిరా ములు, మహాజన సోషలిస్ట్ పార్టీజిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,మాదిగ ఉద్యోగులసమైక్య రాష్ట్రనాయకులు కత్తిరాజుమాదిగ,మునగాల మండల (ఆర్ఎంపీల) సంఘం మండలప్రధానకార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు,అంబేద్కర్ యువజన సంఘం గ్రామశాఖ అధ్యక్షులు సోమపంగు హరికృష్ణ,అంబేద్కర్ యువజనసంఘంసభ్యులు ఈరి వెంకన్న, కత్తి ప్రవీణ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,తదితరులు మర్యాదపూర్వకంగాకలిసి ఘనంగాసన్మానించారు



## సాగర్ నీటిని విడుదల చేయాలి! లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి

### సిపిఎం నేత మేదరమెట్ల. వెంకటేశ్వరరావు

మునగాల జనసముద్రం ప్రతినిధి జులై29. నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ ఆయకట్టు కు, నీటిని విడుదల చేయాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎత్తిపోతల పథకాలు మరమ్మతులను పూర్తిస్థాయిలో చేపట్టి ప్రభుత్వమే నిర్వహించాలని ,సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం కొక్కిరేణిలో శ %శీ%బయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం శాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, నాయకులు ఏం సైదులు, లింగయ్య ,వెంకన్న, బ్రహ్మం ,సైదులు, గురుమూర్తి, శేషగిరి, హుస్సేన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 31న అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

### పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడుపుల్లూరి సింహాద్రి

మునగాల జన సముద్రం ప్రతినిధి జులై 29కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులను, యువకులను అన్యానికి గురిచేసిందని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. మునగాల మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బీఆర్ఎస్ విద్యారంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యకు 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం రూ.21,292(7.31శాతం) కోట్లు కేటాయించారన్నారు. పదకొండు వర్సిటీలకు రూ.500 కోట్లు కేటాయింపులు చేసి, ఇందులో ఉస్మానియాకు రూ.100 కోట్లు, మహిళా విశ్వవిద్యాయలయం(కోఠి)కి రూ.100 కోట్లు, మిగిలిన అన్నింటికి రూ.300 కోట్లు కేటాయించడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించలేకపోతున్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను ప్రోత్సహించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేసి ప్రజలను బానిసలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే గత 6 ఏళ్లుగా రూ.8వేల కోట్లపైన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. ఇప్పటికీ సర్కార్ చెల్లించకుండా సమయాన్ని వృథా చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నేటికి మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తుందని చెప్పారు. సర్కార్ ఆ దిశగా సమగ్ర చర్యలను ఆలోచించకుండా కేవలం



మొక్కుబడి నిధులు కేటాయించామని అంకెల గారడి, పత్రికల్లో తాటికాయంత అక్షరాల్లో బడ్జెట్ కేటాయింపుల ప్రచారానికే పరిమితం అవుతుందన్నారు. ఇప్పటికైన బడ్జెట్ ను సవరించి 30 శాతం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పి డి ఎస్ యు, పి వై ఎల్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిని చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు వినయ్, మహేష్, పవన్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శి బదిలీ గత పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 జూలై

కరీంనగర్జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలోజమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామం నుండి పంచాయతీ కార్యదర్శి "పోడేటి సంతోష్ కుమార్" బదిలీ కావడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి పోడేటి సంతోష్ కుమార్ బదిలీపై వెళ్లడంతో ఈ సందర్భంగా గత పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. గత పాలకవర్గం సహాయ, సహకారాలతో గ్రామ అభివృద్ధిపై, వివిధ సంక్షేమ పథకాలు అమలు పై చర్చలు జరిపి ఆచరణ దిశగా అడుగులు వేస్తూ గ్రామాన్ని మెరుగుపరిచారు. పెద్దంపల్లి గ్రామం నుండి బదిలీపై ఇల్లందకుంట మండలంలోని "గడ్డివానిపల్లి" కి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ "బదిలీ" సన్మాణ కార్యక్రమం లో గ్రామపంచాయతీ పాలకవర్గం పెద్దంపల్లి మాజీ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ, గూడూరి శ్రీనివాస్ రెడ్డి (మాజీ ఉపసర్పంచి), వార్డ్ మెంబర్లు మారెపల్లి రాజమణి, కారోబార్ గూడూరి మహిపాల్ రెడ్డి, ఆశా వర్కర్ దుడ్డె స్వరూప, బొంగోని జ్యోతి, విరగొని శ్రీనివాస్,దొడ్డె రాములు, లక్ష్మణ్, వీరెల్లి సమ్మయ్య, మారపల్లి మధునయ్య, కొత్త ఎల్లారెడ్డి, మొలుగూరి మొగిలి, పంపు డ్రైవర్ దొడ్డె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య పనులు నిలిచిపోయాయి.జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఈఎస్ఐ,పిఎఫ్ అందరికీ వర్తింప చేయాలని కోరుతూ ఆసుపత్రిలోని శానిటేషన్,సెక్యూరిటీ గార్డ్స్ సోమవారం నుండి తమ విధులను బహిష్కరించి ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగారు.ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి మొక్కలే ఆధునిక ఆక్సిజన్ సిలిండర్లు.

### నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 జూలై

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల కళాశాల (బాలురు) లో ఘనంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. లచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం లో ఆయన మాట్లాడుతూ మొక్కలే నేటి ప్రపంచానికి జీవన ఆధారాలు. మొక్కలు లేనియెడల ముందు భవిష్యత్తులో ఆక్సిజన్ కరువయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని గుర్తు చేశారు. మొక్కలు లేకుండా మానవ మనుగడ కొనసాగదని విద్యార్థులకు తెలిపారు. కాలుష్య వాతావరణం నుండి బయటపడాలంటే ముక్కలే ఆధారాలు. ముందు తరాలు ఆక్సిజన్ సిలిండర్లు కొనుక్కునే పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటాలని కోరారు. నాటే ప్రతి మొక్కని సంరక్షించాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల కళాశాల సిబ్బంది శంకర్, జెల్, రవి, లలిత, నవీన్, పిడి సుమన్, పి.ఈ.టి.రాజేందర్, ఏసిటీ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.29, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి:-సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు గ్రామాల సందర్శన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణన్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేయబడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారు వివరించారు.




## వన్యప్రాణుల రక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

జన్నారం మండల విలేకరి జన సముద్రం న్యూస్ జులై 29

వన్యప్రాణుల రక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జన్నారం మండల అటవీ అధికారులు కోరారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా సోమవారం జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై అటవీ శాఖ అధికారులు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వన్యప్రాణుల పరిరక్షణ ప్రాధాన్యతల గురించి ప్రజలకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అటవీశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతీ పెండ్లికి ఆర్థిక సహాయం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు



ఖానాపూర్ నియోజకవర్గం(జన సముద్రం న్యూస్) జూలై 29 (ఉట్నూర్)లక్కారం :కరోనా మహమ్మారి సోకి అమ్మానాన్నలను కోల్పోయిన సీపతి భవానికి పెండ్లి కుదరడంతో ఆమె పెండ్లి కి ఖర్చుల కొరకు రూ. 20 వేలు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తన వంతు సహాయంగా అందించారు. సోమవారం ఎమ్మెల్యే అనుచరులు ఆమె ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే గారు పంపించిన ఆర్థిక సహాయాన్ని అందించారు.సహాయాన్ని అందుకొన్న సీపతి భవాని, ఆమె బంధువులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## భువనగిరిలో జులై 31న కవి సమ్మేళనం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో మూసి బ్రతుకు చిత్రంపై ఈ నెల 31న కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల అధ్యయన కమిటీ కన్వీనర్ కల్లూరి మల్లేశం తెలిపారు.మేధావులు కవులు పాల్గొనాలని కోరారు.మూసి మోసుకొచ్చిన కాలుష్యంతో మానవాళితో పాటు పశువులు,ఇతర జీవరాశులు,వ్యవసాయ రంగం దెబ్బతింటుందని కాలుష్య తీవ్రతను సమాజం దృష్టికి తేవడమే లక్ష్యంగా కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.



## కాలుష్య పరిశ్రమలపై పార్లమెంట్ లో మాట్లాడిన ఎంపి చామల

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా రసాయన,ఫార్మా కంపెనీల నుంచి వెలువడే కాలుష్యం వల్ల ప్రజలతో పాటు మూగ జీవాలకు జరుగుతున్న అనార్ధాలపై సోమవారం పార్లమెంట్లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.పార్లమెంట్ సభల్లో కాలుష్య సమస్యలపై మాట్లాడడం పట్ల నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఆపచి 160 సీసీ బైక్ ను ప్రారంభించిన చైర్మన్ వెంకటేశ్వర్లు



జనసముద్రం జిల్లా ప్రతినిధి:
భువనగిరి పట్టణంలో ని ఏరియా ఆసుపత్రి వద్ద గల ఎల్ వి టి వి ఎస్ షోరూం లో సోమవారం నూతనంగా లంచ్ అయినా టీవీఎస్ ఆపచి 160 సీసీ బైక్ ను భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు మధ్య తరగతి వారికి అందుబాటులో ఉండే ధర ఉన్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ క్యారామ్ కొండ వెంకటేష్. జిట్టా వేణు. ఎనబోయిన ఆంజనేయులు.రచ్చ శ్రీను. జనగాం పందు. ఎల్.వి మోటార్స్ యాజన్ రెడ్డి.ప్రశాంత్ రెడ్డి.బండిసత్యం.త్యాగరాజు.రాజుతదితరులుపాల్గున్నారు

# రెండో విడతలో 1367 మంది రైతులకు రుణమాఫీ



జన్నారం మండల విలేకరి
జనసముద్రం న్యూస్ జులై 29
జన్నారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 1367 మంది రైతులకు ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేయబోతుందని అధికారులు తెలిపారు. ఎన్నికల హామీ మేరకు రైతులకు ప్రభుత్వం రెండో విడతలో రూ.1.50 లక్షల రుణమాఫీ చేయనున్న విషయం తెలిసిందే. దీంతో జన్నారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 1367 మంది రైతులకు సుమారు రూ.11.84 కోట్ల రుణమాఫీ జరగనున్నదని వారు వివరించారు. మంగళవారం రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు పడతాయన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట!





కామేపల్లి జనసముద్రం జులై29 :
మండల పరిధి బి ఎన్ బంజారా గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విద్యుత్ వినియోగం పై అవగాహన ,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సూచనలు తెలియజేశారు.
విద్యుత్ సంబంధిత సమస్యల గురించి రైతులను విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్ లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ మోటారు తీసుకునే కరెంట్ తగ్గటం తో పాటు ఇతర ప్రయోజనాలను ప్రత్యక్షముగా రైతులకు వివరించటం జరిగినది. ఈ కార్యక్రమములో విద్యుత్ అధికారులు ఏ డి ఈ.వైవి ఆనంద్ కుమార్. కొత్త లింగాల ఏఈ శ్రీనివాసులు. సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ బాలస్వామి ని శాలువాతో సత్కరించిన ఆటో యూనియన్



బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, (జూలై 29) :
సోమవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బోనకల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ బాలస్వామి ని నూతనంగా ఎస్సైగా ప్రమోషన్ రావటం తో ఆయనను బోనకల్ టు జగ్గయ్యపేట, ఆళ్లపాడు ఆటో స్టాండ్ ఓనర్లు, డ్రైవర్ శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ టు జగ్గయ్యపేట ఆటో ప్రెసిడెంట్ షేక్ జాన్ పీరా, వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, సెక్రెటరీ పుట్ట నాగులు, ఆటో ఓనర్స్, డైవర్స్ తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని తెలియజేశారు.

# కోల్డ్ ప్రెస్ ఆయిల్స్ అండ్ నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రారంభోత్సవం



జూలై 29 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) :
చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో జహంగీర్ కోల్డ్ ప్లస్ ఆయిల్స్ అండ్ నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ నూనె మిల్లును సోమవారం రోజు ప్రారంభోత్సవం చేశారు
ఈ సందర్భంగా ఆయిల్ మిల్ యజమాని మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాల నేచురల్ ఫిల్టర్ చేసిన స్వచ్ఛమైన వంట నూనెలు అందులో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుర్మేడు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. నూనె మిల్లు యజమాని మహమ్మద్ .గౌస్ వారి కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు ,గ్రామస్తులు, అనంతుల రామకృష్ణ, పొగాకు ఈశ్వరప్ప, సోమప్ప, మునుకుంట్ల వెంకటరెడ్డి,, ఈరటి బ్రహ్మం, గౌస్ బంధువులు ,జహింగీర్,మధార్, నిరంజన్ ,అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బీద కుటుంబంనకు నిత్యావసర సరుకులు అందజేత




జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై. :29
. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సీనియర్ సభ్యురాలు శ్రీమతి చింతోజు భారతమ్మ రిటైర్డ్ సూపరింటెండెంట్ తన తల్లిదండ్రులు కీ.శే గౌరోజు బ్రాహ్మయ్య దంపతుల జ్ఞాపకార్థం జంగాల కాలనీ ఒక బీదకుటుంబంనకు 25 కిలోల బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేసినారు అని అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య తెలియజేసినారు. దాత మాట్లాడుతూ మాతల్లిదండ్రుల జ్ఞాపకార్థం బీదకుటుంబంనకు సహాయం చేసే అవకాశం కల్పించిన సంఘం బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. సహాయం పొందిన కుటుంబం దాత దానగుణమును పొగడినారు. ఈ కార్యక్రమంలో కార్యనివాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,ఆడిటర్ వనం బుచ్చయ్య, కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి, అస్సం పాండు, కర్నాటి సత్యనారాయణ, మౌలానా తదితరులు పాలుగోన్నారు.

# మదర్ థెరిస్సా అంతర్జాతీయ పురస్కారాన్ని అందుకున్న డా. మునీర్ అహ్మద్ షరీఫ్..

♦'జనయేత్రి'కి జన నీరాజనం ..
♦చెన్నైలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు ప్రధానం.




జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, జులై 29 :
"జనయేత్రి ఫౌండేషన్ "అరుదైన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారానికి ఎంపికైంది. మిర్యాలగూడ పట్టణంలో జనయేత్రి ఫౌండేషన్ ను స్థాపించిన మూడేండ్లలోనే ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ పొరుగు రాష్ట్రాల్లోనూ సేవలను విస్తరించారు. అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తూ జననీరాజనాన్ని సొంతం చేసుకుంటున్నారు. ఇప్పటికేఆయనకు అనేక పురస్కారాలు వరించాయి. తాజాగా, ఆయన సారథ్యంలో నిర్వహిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ మదర్ థెరిస్సా అంతర్జాతీయ పురస్కారానికి ఎంపికైంది. ఈ మేరకు తమిళనాడు రాష్ట్రంలో చెన్నై నగరంలో లార్డ్ హి రోడ్డులోని శ్రీసత్యసాయి ఆడిటోరియంలో ప్రముఖుల చేతుల మీదుగా మదర్ థెరిస్సా అంతర్జాతీయ పురస్కారాన్ని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అందుకున్నారు.
అవార్డును ప్రదానం చేసిన అనంతరం గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్ డా. కె.వెంకటేషన్, కంట్రీ పాలిటిక్స్ నేషనల్ వీక్లీ చీఫ్ ఎడిటర్ డా. విపిన్ గౌర్, అఖిల భారత క్షత్రియ మహాసభ అధ్యక్షుడు డా.రాజా మన్వేంద్ర సింగ్ మాట్లాడారు.
మానవ హక్కుల సాధనలో అవిరామంగా కృషి చేయడంతో పాటు సమాజ అభ్యున్నతి కోసం నిస్వార్థ సేవలను నిర్వర్తిస్తున్న డా.మునీర్ అహ్మద్ షరీఫ్ నిర్వర్తిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా డా మునీర్ అహ్మద్ షరీఫ్ ను వారు శాలువాతో ఘనంగా సత్కరించి పురస్కారంతో పాటు పతకం అందజేశారు. సమాజ సేవలోడా. మునీర్ అహ్మద్ షరీఫ్ అభినందనీయుడని కొనియాడారు.
ఓ వైపు వైద్య వృత్తిలో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే తన సమయంలో సింహభాగం సామాజిక సేవా కార్యక్రమాల కోసం సద్వినియోగం చేస్తున్న డా. మునీర్ వంటి సోషల్ వర్కర్స్ సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. నిస్వార్థ సేవలకు నిలువెత్తు నిదర్శనంగా ఆయన సేవలు కొనసాగుతున్నాయని కొనియాడారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజాసేవే తన అభిమతంగా ఎంచుకొని ఎందరో నిరుపేదలకు తన శక్తివంచన మేరకు డా. మునీర్ సేవలందించారని అన్నారు. ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం కోసం రక్తదాతల ప్రత్యేక వాట్సాప్ గ్రూపు నిర్వహించడం ఆయన సామాజిక సేవా సుగుణానికి అద్దం పడుతున్నదని అభివర్ణించారు. అన్ని కాలాల్లో ఆయన సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయంటే ఆయనకు అల్లా దీవెనలు మెండుగా ఉన్నాయని అర్థమని అన్నారు. మండుటెండల్లో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం, ఎముకలు కొరికే చలిలో నిర్భాగ్యులకు దుప్పట్లు పంపిణీ, వానాకాలంలో కడు పేదలకు, యాచకులకు ఆహారం పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను తన మదిలో చిరకాలం నిలిచిపోతాయని అన్నారు. అదేవిధంగా, డా.మునీర్ అహ్మద్ షరీఫ్ వెన్నంటే ఉండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యమవుతున్న జనయేత్రి ఫౌండేషన్ సభ్యులందరికీ తన అభినందనలు తెలియజేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. కాగా, జనయేత్రి ఫౌండేషన్ ను ప్రతిష్టాత్మక మథర్ థెరిస్సా అంతర్జాతీయ పురస్కారానికి ఎంపిక చేసిన
అడ్వయిజరీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు డా. మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ అవార్డు స్వీకరణ అనంతరం తమ సంస్థ బాధ్యత మరింత పెరిగిందని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. నిండు నూతనోత్సాహంతో ఇంకా బాగా కష్టపడి సమాజ అభ్యున్నతి కోసం పాటుపడతామని అన్నారు. వారి యొక్క అమ్ముల పొదిలో మరో అవార్డు వచ్చి చేరిందని, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి మరో పురస్కారం దక్కడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉన్నదని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో యూజీసీ ఎక్స్ పర్ట్ కమిటీ మెంబర్ డాక్టర్ బి.రామస్వామి,యాక్సిస్ బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.మల్లికన్నన్, జనయేత్రి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, సభ్యుడు మునీబ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరునికి సహస్రనామార్చన..సుదర్శన నరసింహ హోవనం

♦భక్తులకు గో పృష్ట దర్శనంతో సకల శుభాలు
♦స్వర్ణగీరీశునికి తిరువీధి ఉత్సవ సేవ..సహస్రదీపాలంకరణ





జనసముద్రం జిల్లా ప్రతినిధి:
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి పుణ్యక్షేత్రంలో సోమవారం రోజు స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ , గో పృష్ట దర్శనం , 6 గంటలకు స్వామివారికి సువర్ణ బిందె తీర్థాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్రనామార్చన సేవ , సుదర్శన నరసింహ హోవనం గావించారు. స్వామివారి నిత్య కళ్యాణం పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణ మహోత్సవాన్ని వేదాది మంది భక్తులనడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4 వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరిశ్రీవెంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాల మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణగిరిశునికి తిరువీధి ఉత్సవ సేవ మరియు సహస్ర దీపాలంకరణ నాదనీరాజన ఉత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావుచైర్మన్లుమానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

# ద్వారకాతిరుమల గ్రామపంచాయతీలో సొమ్ము స్వాహా సర్పంచ్ చెక్ పవర్ ఫట్ సంబంధిత అధికారులపై వేటు


డిప్యూటీ సీఎంతో. పంచాయతీ సమస్యను పరిష్కరించిన చిలుకూరు ధర్మా రావు

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై 29:
ద్వారక తిరుమల మండలం, ద్వారకా తిరుమల గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై పంచాయితీ శ్రేయస్సు కొరకు ఏలూరు జిల్లా కలెక్టర్వెట్రిసెల్వి,గ్రామపంచాయతీనిధులుదుర్విని యోగం పై అవినీతి చేసినటువంటిసంబంధిత అధికారులపైకొరడా.వివరాలుతెలుపుతూద్వారకాతిరు మలగ్రామపంచాయతీకార్యదర్శిఎల్.వెంకటేశ్వరరావు .1,30,85,013 అవకతవకల్లో ప్రత్యేక అధికారి మాజీ. ఎంపీడీఓ ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం ఎంపీడీఓ యస్ ఆశీర్వాదం. 18,73,538 అవినీతి ద్వారకాతిరుమల గ్రామపంచాయతీ సర్పంచ్ కె స్వర్ణలత .53,57,376 నిధుల దుర్వినియోగం టోటల్ నిధులు 2,03,15,927. ద్వారకాతిరుమల గ్రామ ప్రజలు వారి యొక్క శ్రేయస్సు కొరకు గ్రామంలో పలువురు నాయకులు వారి యొక్క అవినీతిని సంబంధిత అధికారులకు తెలియజేసి ద్వారకాతిరుమల గ్రామ ప్రజలకు పంచాయితీ ఆదాయాన్ని త్వరలో అందించే విధానంగా బాటలు వేశారు.
ఏలూరు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు .జనసేన అధినేత కూటమి డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ వారి ఆదేశాలతో తీసుకున్న చర్యలు ద్వారకా తిరుమల గ్రామ పంచాయతీ కార్యదర్శి .ఎల్ వెంకటేశ్వరరావుని విధులకునుంచి తప్పించమని కమీషనర్ పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి, తాడేపల్లి వారికీ కాండక్ట్ రూల్స్ ప్రకారం సిఫారీస్ .ఎంపీడీఓ మరియు ప్రత్యేక అధికారి యస్ ఆశీర్వాదంపై క్రమశిక్షణ చర్య తీసుకోమని .కమీషనర్ పంచాయతీ రాజ్& గ్రామీణ అభివృద్ధి, తాడేపల్లి వారికీ కాండక్ట్ రూల్స్ ప్రకారం సిఫారీస్ చేశారు.
దుర్వినియోగం అయిన రూ. 5357376.నిధులు వీరి నుంచి ఎందుకు రికవరీ చెయ్యకూడదో సంజాయిషీ అడుగుతు గ్రామపంచాయతీ సర్పంచ్ కె స్వర్ణలత కి పంచాయతీ రాజ్ చట్టం 1994, సెక్షన్ 265 ప్రకారం తాఖీదు జారీ చేశారు. రూల్ 42, జీవో. ఎమ్మెస్. ఎ ఓ. 30, 20.01.1995 ప్రకారం సర్పంచు చెక్ పవర్ ఎందుకు రద్దు చేయకూడదో సంజాయిషీ అడుగుతూ తాఖీదు జారీ చేశారు. 1994 పంచాయతీ రాజ్ చట్టం, సెక్షన్ 249-B(51 ప్రకారం సర్పంచ్ పదవి నుంచి 6 నెలలు పదవి కాలం ఎందుకు రద్దు చేయకూడదు అని సంజాయిషీ కోరుతూ తాఖీదు జారీ చేయడం జరిగింది.
ద్వారకాతిరుమల గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ పాలన జరగాలని, గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిబంధనలు మేరకు ఖర్చు చేయవల్సిన నిధులు దుర్వినియోగం చేస్తే తప్పకుండ విచారణ చేసి చర్య తీసుకుంటామని, అలాగే రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం దుర్వినియోగం అయిన నిధులు తిరిగి రాబట్టి గ్రామ పంచాయతీకి జమా చేయించే చర్య కూడా తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గుండుగోలు కుంట. శ్రీ కండిగిలమ్మ పోతురాజు అమ్మవార్ల ఆలయ నిర్మాణ ధర్మకర్త. చిలుకూరి ధర్మారావు, ఆరవ వార్డు మెంబర్ తేలు జ్ఞానేశ్వరి వెంకటేశ్వరరావు (పెదబాబు) నిమ్మగడ్డ ఆముక్త, ద్వారకాతిరుమల కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ల జె ఏ సి అత్యవసర సమావేశం

## ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలి



జనసముద్రం : జూలై 29
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి జిల్లా స్థాయి తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జె ఏ సి అత్యవసర సమావేశం గోదావరిఖని లో బి ఆర్ యస్ ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నీలారాపు రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జె ఏ సి రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్ లు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అత్యవసరంగా ఈ నెల 31 బుధవారం నాడు అసెంబ్లీకి వినతి పత్రం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినబడ్జెట్లోఆటోడ్రైవర్లకుబడ్జెట్కేటాయించకపోవ డాన్ని తీవ్రంగా ఖండించారు.తక్షణమే ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల బడ్జెట్ ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టిన అనంతరం.ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని,ఆటో డ్రైవర్లకు బీమా సదుపాయాన్నిఏర్పాటుచేయాలని,తదితరడిమాండ్లతో సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాశీపేట రాజయ్య,కార్పొరేషన్ అధ్యక్షులు అంబాల శంకర్,డ్రైవర్స్ రేణికుంట్ల సురేష్,తుంగపెల్లి నర్సయ్య,చినుములమహేందర్,వీసాలలక్ష్మన్తదితరు లు పాల్గొన్నారు.

# మాధవరం వెంకటమ్మ మృతి బాధాకరం

## –శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్.

జనసముద్రం జూలై 29: డిండి:
నల్లగొండ జిల్లా డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ సలహాదారు,సినియర్ నాయకులు మాధవరం జనార్దన్ రావు తల్లి మాధవరం వెంకటమ్మ మృతి బాధాకరమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు.సోమవారం మాధవరం వెంకటమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.





ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు, టీవీఎన్ రెడ్డి, దొంతినేని వెంకటేశ్వర రావు,ఉప్పుగంటి ప్రశాంత్ రావు, రాఘవేందర్ రావు,పెర్వాల జంగారెడ్డి,మాజీ ఎంపీపీమాధవరంసునీతజనార్దన్ రావు దంపతులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరేషాన్ లో రైతన్నలు

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) జూలై 29
ఉట్నూర్: ఇటీవల రుణమాఫీ ప్రభుత్వం ప్రకటించడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమైంది అయితే కొంతమంది రైతులకు డబ్బులు జమ కాగా మిగతా వారికి సగం కంటే తక్కువ కొంతమందికి అసలుకే రాకపోగా బ్యాంకులో అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.
అదిలాబాద్ జిల్లాలో మొదటి విడతగా 18 821 మంది రైతులకు రూ.120.79 కోట్ల విడుదల చేసి ఉన్నప్పటికీ ఖాతాలో మాత్రం డబ్బులు జమ కాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు రెండవ విడతలోనైన ఇలాంటి తప్పులు జరగకుండా ఉండాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుకుంటున్నారు






# బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు :టూ టౌన్ సిఐ నాగార్జున..



జనసముద్రం న్యూస్,మిర్యాలగూడ, జులై 29:
బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై నిరంతర నిఘాఉంటుందని మిర్యాలగూడ లోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ నాగార్జున తెలిపారు.
ఆదివారం రాత్రి పట్టణ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తున్న 10 మంది ని గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. దీనితో పాటుగా రాత్రి వేళల్లో రోడ్లపై హల్చల్ చేస్తే కఠిన చర్యలు తప్పవని,ప్రజలకు అసౌకర్యం కలిగించిన సహించేది లేదని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే పోలీస్ అధికారులకు డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు. సిఐతో పాటు టూ టౌన్ ఎస్ఐ లు, ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.




# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించిన ఎస్ఐ మధుబాబు

## పోలీసులకు ధన్యవాదాలు తెలిపిన బాధితుడు




బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, (జులై 29) :
నేడు సెల్ ఫోన్ అనేది మన జీవితంలో భాగమయింది. అలాంటి సెల్ ఫోను పోగొట్టుకుంటే మనకు కావలసిన వారి ఫోన్ నెంబర్లతో పాటు, అందులో నిక్షిప్తమై ఉన్న మధుర జ్ఞాపకాలు కూడా పోగొట్టుకుంటాం. అలా సెల్ ఫోన్ పోగొట్టుకొని బాధపడే వారి కోసం తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో కొత్త యాప్ ని క్రియేట్ చేసి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన ప్రజా ప్రతిభ పత్రిక రిపోర్టర్ భూక్య శీను కుమారుడు హైదరాబాదులోని సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్కళాశాలలో బీటెక్ ద్వితీయ చదువుతున్నాడు.
ఈ తరుణంలో ఈనెల జూలై 16వ తారీఖున పరీక్ష రాసే సమయంలో పరీక్ష కేంద్రం బయట తన బ్యాగులో సెల్ఫోన్ పెట్టి పరీక్ష రాయుటకు వెళ్లాడు. పరీక్ష రాసి తిరిగి వచ్చే సమయానికి బ్యాగులో ఉన్న సెల్ ఫోన్ చోరీకి గురైంది. దీనిపై అదే రోజు సాయంత్రం స్థానిక బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐఈఆర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రేస్ చేసి సోమవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగినది.

**ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ...**
తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలించిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్సై మధుబాబు అన్నారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా మీ సేవ లో చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకుకృతజ్ఞతలు తెలిపాడు. సెల్ఫోన్ పోగొట్టుకున్న 14 రోజులకు పోలీసులు చాకచక్యంగా ట్రేస్ చేసి బాధితుడికి సెల్ఫోన్ అప్పగించి శభాష్ బోనకల్ పోలీసు అని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబ, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, కానిస్టేబుల్ రాణి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మారెమ్మ అమ్మవారి బోనాల పండుగ – అనంతారం గ్రామం





జనసముద్రం జిల్లా ప్రతినిధి:
అనంతారం గ్రామంలో శ్రీ మారెమ్మ అమ్మవారి బోనాల పండుగనుఅంగరంగవైభవంగాపండుగనుజరుపుకున్నారు. మహిళలు మారెమ్మ అమ్మవారికి అధిక సంఖ్యలో బోనాలను ఊరేగిస్తూ అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించుకున్నారు.
ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సామల వెంకటేష్, పక్కీరు కొండల్ రెడ్డి, వంగేటి బాల్రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, మొగుళ్ళ అంజిరెడ్డి, విఠల్ శ్రీకాంత్, సామల చందు, దినేష్, ప్రేమ్, సాయి, సందీప్, నరేష్, నవదీప్, వంశి, తదితర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎండి బలరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గరిగంటి కుమార్

- **పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం..**
- **సీఎండికి చిత్రపటం అందజేసిన కుమార్...**

హైదరాబాద్ జనసముద్రం న్యూస్ జులై 29:
సిఎండి బలరాం జన్మదిన సందర్భంగా ఆర్ జీ వన్ లెవెన్ ఇంగ్లాండ్ న్ మైండ్లో పనిచేస్తున్న గరిగంటి కుమార్ హైదరాబాద్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిఎండి బలరాం జన్మదినంసందర్భంగాపెద్దఎత్తునఅన్నదానంనిర్వహించారు.సిఎండి బలరాంకు చిత్రపటంను అందజేశారు.
అనంతరం కుమార్ మాట్లాడుతూ మంచి మనసున్న సిఎండి బలరాం ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో గరిగంటి కుమార్, జర్నలిస్ట్ బుల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి




జూలై 29 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).
చింతపల్లి మండలం ధైర్యపూరి తండ గ్రామానికి చెందిన రమావత్ కేశవులు తండ్రి సోమ్లా, వయసు 59 సంవత్సరాలు,ఆదివారంరోజురాత్రి8గంటలసమయంలో, వింజమూరు ఎక్స్ రోడ్ వద్ద ఉన్న కిరణం షాపులో కిరణం సామాను తీసుకొని, తిరిగి ఇంటికి వస్తు నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే రోడ్డు దాటుతుండగా అదే సమయంలో మల్లేపల్లి నుండి హైదరాబాద్ వెళుతున్న బ్రీజా కారు TS278872 నెంబరు గల వాహనం అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న రమావత్ కేశవులు ను ఢీకొట్టడంతో, తల కు తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు భార్య రమావతు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లుగా చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలియజేశారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram